



2వ పేజీలో..

## ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్రా భివృద్ధికి కట్టుబడి ఉన్నాం

మంత్రులు నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 18, నవంబర్ 2025 16 పేజీలు


# కొర్రీలతో నిలిచిన పత్తి..
# కొనుగోళ్లు



మూతపడ్డ సీసీఐ కేంద్రాలు

అధికారుల ఆదేశాలతో అమ్మకానికి పత్తి తీసుకురాని రైతులు

నిబంధనలు సడలిస్తేనే కొనుగోళ్లు

ఫలించని ప్రభుత్వ చర్చలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ఈ సంవత్సరం పత్తి సాగు చేసినప్పటి నుంచి రైతులు ఏదో ఒక సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధనలు మరోవైపు అధిక వర్షాలు, తెగుళ్లు సోకటం రైతులను పరేషాన్ చేసింది. పరిస్థితులు పత్తి రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. పెట్టుబడి కూడా అధికమైంది. వర్షాలకు పత్తి తడిసి ముద్దయి మురిగింది. వర్షపు నీరు పత్తి చేలల్లో చేరడంతో ఎందుకు పనికి రాకుండా పోయింది. తీవ్రస్థాయిలో నష్టం జరిగింది. అయినప్పటికీ పత్తిని ఆరబెట్టి అమ్మకానికి సిద్ధం చేశారు. సీసీఐ విధించిన నిబంధనలు పత్తి రైతాంగానికి కొర్రీలు తెచ్చిపెట్టాయి. ఎకరానికి ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని, తేమశాతం 8 నుంచి 12 ఉండాలని, కొనుగోలు చేసేందుకు ముందుగా యాప్ లో వివరాలు నమోదు చేసుకోవాలని పలు రకాల నిబంధనలు విధించడంతో పత్తి రైతులు నానా అవస్థలు పడుతున్నారు.

ఈ క్రమంలో సీసీఐ విధించిన నిబంధనలు జిన్నింగ్ మిల్లుల సంఘం వ్యతిరేకించింది. పత్తి కొనుగోళ్ళను నిలిపివేసింది. సోమవారం నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోలు నిలిచిపోయాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 23 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో సిసిఐ విధించిన నిబంధనలు రైతాంగానికి నష్టాన్ని కలిగిస్తున్నాయి. విధించిన నిబంధనలను

2 లో..

# ఈ మలుపులు యమపురికి..
# పిలుపులు



రక్తమోడుతున్న రహదారులు

నిత్యం చోటు చేసుకుంటున్న ప్రమాదాలు

ప్రాణాలు గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు

మృత్యుకుహారాలుగా కొన్ని హైవేలు

గుంతలతోనే చింత

మలుపుల వద్ద మృత్యు ఘోష

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

మంత్రి గారు ..జర చూడండి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**
ఈ మలుపులు యమపురికి పిలుపులే..! రక్తమోడుతున్న రహదారులు, మృత్యు గోషగా మారిన ప్రమాదకర మలుపులు, ప్రతిరోజూ ప్రాణాలు గాలిలో కలుస్తున్న విషాద ఘటనలు,ఇలా యాదాద్రి భువనగిరి జిల్లాలో రహదారుల పరిస్థితి రోజురోజుకు అధోగతిలో పడిపోతుంది.జిల్లాలోని పలుచోట్లహైవేలుమృత్యుకుహారాలుగా మారిపోతుండగా, రహదారులపై ఉన్న గుంతలు ప్రయాణికులకు భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. ఇదిలా ఉంటే అడుగు తీసి అడుగు వేయలేనంత అధ్వానంగా మారిన రోడ్ల



2 లో..



2వ పేజీలో..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
రైతుల అకౌంట్ లో 48 గంటల్లో ధాన్యం డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం పిల్లలమర్రి పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో గాంధీనగర్, యర్కారం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అలాగే ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలెంల1 కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి తేమ శాతంను తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో సీరియల్ రిజిస్టర్ ను తనిఖీ చేసి తేమ శాతం 17 వచ్చిన ధాన్యం సీరియల్ ప్రకారం ధాన్యం కాంటా వేసి

## రోకలి బండతో మోది భార్యను హత్య చేసిన భర్త

మోతె, నవంబర్ 17 ప్రభాతవార్త
భార్య ను రోకలి బండతో మోది భర్త హత్య చేసిన సంఘటన మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ గ్రామానికి చెందిన కారింగుల వెంకన్న, భార్య పద్మ తో కొద్ది రోజులుగా వివాదం జరుగుతుంది.



2వ పేజీలో..

## కొర్రీలతో నిలిచిన పత్తి కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

సడలించాలని జిన్నింగ్ మిల్లర్లు విజ్ఞప్తి చేయగా సిసిఐ పట్టించుకోకపోవడంతో మిల్లర్ల అసోసియేషన్ కొనుగోళ్లను నిలిపివేసింది. అధికార యంత్రాంగం రైతులను అప్రమత్తం చేసింది. అమ్మకానికి పత్తిని తీసుకురావద్దని మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో ప్రకటనలు విడుదల చేసింది. పత్తి కొనుగోలు కేంద్రాలను ఎల్1, ఎల్ 2, ఎల్3, ఎల్ 4, ఎల్ 5, ఎల్ 6 గా విభజించారు. ఇందులో ప్రస్తుతం ఎల్ 1, ఎల్ 2గా ఉన్న సూర్యాపేట సమీపంలోని బాలెమ్ల, తిరుమలగిరి సీసీఐ కేంద్రాల్లోనే పత్తి కొనుగోలు చేస్తున్నారు. వీటిల్లో కొనుగోలు సామర్థం పూర్తి అయ్యాక మిగతా వాటిని తెరవాలంటూ సీసీఐ ఆంక్షలు విధించింది. దీంతో రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వాస్తవంగా ఈనెల 6 నుంచి కొనుగోళ్ల నిలిపివేస్తామని మిల్లర్స్ అసోసియేషన్ ప్రకటించింది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి అందుబాటులో లేకపోవడంతో కొద్దిరోజులు వేచి చూశారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మిల్లర్స్ అసోసియేషన్ ఆందోళనకు సిద్ధమైంది. సీసీఐ నిబంధనలు కఠినంగా ఉండడంతో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కపాస్ కిసాన్ యాప్ కూడా రైతులకు ఇబ్బంది కలిగిస్తుంది. వివరాలు నమోదు చేయడంలో సాంకేతిక లోపాల సమస్య ఏర్పడింది. ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలని ఆ తర్వాత ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని తదితర నిబంధనలు పెట్టడం రైతులను నష్టపరచడంతో పాటు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు సైతం వ్యతిరేకించాయి. కొనుగోళ్ల సమస్యకు తెర పడకపోవడంతో కొనుగోళ్లు నిలిపివేశారు. సీసీఐ నిబంధనలను జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ తో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో జరిపిన చర్చలు సఫలం కాలేదు. రాష్ట్రంలో సీసీఐ నోటిఫై చేసిన 322 మిల్లులను మాత్రమే తెరిచింది. సీసీఐ ఆంక్షలు జిన్నింగ్ మిల్లుల బంధు తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చించేందుకు నేడు సిసిఐ సీఎండీ లలిత కుమార్ గుప్తా రాష్ట్రానికి వస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చేసిన విన్నపాల నేపథ్యంలో సిసిఐ సిఎండిని రాష్ట్రానికి చర్చలకు పంపుతున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా పత్తి రైతులను పట్టించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వంపై మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రతిపక్షాలు ఆందోళన సిద్ధమవుతున్నాయి. రాష్ట్రంలోని బిజెపి నాయకులు, మంత్రులు పత్తి రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ము పత్తి క్వింటాల్కు రూ. 8,100 మద్దతు ధర ప్రకటించగా బహిరంగ మార్కెట్లో కేవలము 6000 నుంచి 7000 మాత్రమే పలుకుతుంది. ఎకరానికి ఏడు క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేస్తే మిగిలిన పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. దీనికి సీసీఐ వద్ద సమాధానం లేదు. తక్కువ ధరలకు మధ్య దళారీలకు అమ్మి పత్తి రైతులు నష్టపోతున్నారు. ఈ సంవత్సరం పత్తి రైతుల పరిస్థితుల నేపథ్యంలో సంక్షోభంలో కూరుకు పోయి అప్పుల పాలయ్యారని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వామపక్ష పార్టీలు మరోవైపు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు సీసీఐ నిబంధనలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పత్తి రైతులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అంటున్నారు. పత్తి కొనుగోలు ఎంత కాలం నిలిపివేస్తారో వేచి చూడాల్సిందే.

## ఈ మలుపులు యమపురికి పిలుపులు

(మొదటి పేజీ తరువాయి..)

మరమ్మతులకు యుద్ధ ప్రాతిపదిక మీద మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా ఈ సమస్య గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు, వలిగొండ, రామన్నపేట ,బొమ్మలరామారం, పోచంపల్లి, మోత్కూరు తదితర మండలాల్లో నెలకొంది.

**ఈ రోడ్ల మూలమలుపులే యమపురికి పిలుపులు ...**

ప్రత్యేకించి హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి, భువనగిరి-వలిగొండ రోడ్, అడ్డగూడూరు వయా పాటిమట్ల మిదిగా మోత్కూర్ వెళ్ళే రోడ్డు, ఆత్మకూరు మండలం రాంకన్ పేట గ్రామం నుంచి వయా కూరెళ్ల మీదుగా నరసాపురం వెళ్లే రోడ్డు ,రాయగిరి వయా ఆత్మకుడి మీదుగా మోత్కూర్ వెళ్లే రోడ్డు మోత్కూర్ మండలం జామ చెట్లపై క్రాస్ రోడ్ నుంచి వయా జామ చెట్ల బావిని మీదిగా అంబాల వెళ్లే రోడ్డు, అమ్మనబోలు వయా పల్లివాడ నుంచి రామన్నపేట వెళ్లే రోడ్డు, బోనగిరి నుంచి పోచంపల్లి వెళ్లే రోడ్డు ,బీబీనగర్ నుంచి పోచంపల్లి వెళ్లే రోడ్డు ,వలిగొండ మండలం అరూర్ స్టేజి నుంచి వయా తుర్కపల్లి మీదుగా ఆత్మకూరు వెళ్లే రోడ్డు, వంగపల్లి వయా మోటకొండూరు మీదుగా రహీంఖాన్ పేట వెళ్లే రోడ్డు, మోత్కూర్ వయా పనకబండ మిదిగా నరసాపురం వెళ్లే రోడ్డు, అడ్డగూడూరు వయా ధర్మారం మిదిగాలక్ష్మీదేవి కాల్వ కు వెళ్ళేరోడ్డు , గుండాల మండల కేంద్రం నుంచి వయా తుర్కల శాపురం మీదిగా దేవరుప్పుల క్రాస్ రోడ్డు వరకు వెళ్లే రోడ్డు, గుండాల మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదిగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు వెళ్లే రోడ్డు,గుండాల మండల కేంద్రం నుంచి వయా నూనెగూడెం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు, వలిగొండ మండలం వయ నాగారం మీదిగా చౌటుప్పల్ వెళ్లే రోడ్డు మోత్కూర్ వయా అనాజిపురం మీదుగా అమ్మనబోలు వెళ్లే రోడ్డు, మోట కొండూరు మండలం కాటేపల్లి నుంచి వయా పులిగిల్ల మీదుగా వలిగొండ వెళ్లే రోడ్లు అడుక్కో మూలమలుపు ఉండడంతో నిత్యం రోడ్డుప్రమాదాలుచోటుచేసుకుంటున్నాయి . ఇదే పరిస్థితి ఆలేరు బొమ్మలరామ్మార, తుర్కపల్లి, రాజాపేట,యాదగిరిగుట్ట తదితర మండలాల పరిధిలోని ప్రధానమైన రోడ్లలో నెలకొన్నది . ఇంతటి ప్రమాద అంచునా ఉన్న మూల మలుపులను సరిచేయడం దేవుడు ఎరిగితే కనీసం సదర మూలమలుపు ఉన్నట్లు ప్రమాద సూచిక హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయకపోవడంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయిన సంఘటన అనేకం ఉన్నాయి. చిన్న తప్పిదమే ప్రాణ నష్టం అవుతున్న ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నప్పటికీ, రహదారుల నిర్వహణలో ఉన్న అధికారులు మాత్రం పరిస్థితులను చోద్యం చూస్తూవదిలేసినట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జిల్లాలో గత ఆరు నెలల్లోనే అనేక మంది మృతిచెందగా,వందలమంది గాయ పడ్డారు. హైవేలపై హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రాత్రి వేళల్లో లైటింగ్ సదుపాయం లేకపోవడం, రోడ్లను ప్రమాణాలకు తగిన విధంగా విస్తరించకపోవడం వంటి లోపాలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.

**మంత్రి గారు.. జర చూసేయండి!..**

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, హైవే మలుపులను సరిదిద్దడంతో పాటు రోడ్లను పునర్నిర్మించాలని రోడ్డు భవనాల, పంచాయతీరాజ్ శాఖ మంత్రులను ఈ ప్రాంత ప్రజలు, ప్రజాసంఘాలు వేడుకుంటున్నాయి.గత ఏడాది జరిగిన రోడ్డుప్రమాదాలను పరిశీలిస్తే...గత సంవత్సరం చివరి నాటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా3124 రోడ్డు ప్రమాదం జరిగితే అందులో 1798 మంది చనిపోతే సుమారుగా 3765 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై 2024 జనవరినుంచి డిసెంబరు వరకు 214 మంది మృత్యువాత పడ్డారు.అందులో నల్లగొండ జిల్లా పరిధిలోని చిట్యాల, నార్కట్పల్లి, కట్టంగూరు, నకిరేకల్, కేతేపల్లి మండలాల పరిధిలో 90 రోడ్డుప్రమాదాలు జరగ్గా 92 మంది మృత్యువాత పడ్డారు. సూర్యాపేజిల్లా పరిధిలో సూర్యాపేట, దురాజ్పల్లి, మునగాల, కోదాపరిధిలో 170 ప్రమాదాలు జరగ్గా 83 మంది ప్రాణాలుకోల్పోయారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలపరిధిలోని తూప్రాన్ పేట నుంచి రెడ్డిబావి వరకు జరిగిన 124 రోడ్డుప్రమాదాల్లో 39 మంది మరణించారు. ఇక నార్కట్పల్లి అద్దంకిహైవేలో 83 మంది, సూర్యాపేట ఖమ్మం కొవ్వూరు హైవేపైజరిగిన 35 ప్రమాదాల్లో 19 మంది మరణించారు. హైదరాబాద్వరంగల్ భూపాలపట్నం హైవేలోనూ జరిగిన ప్రమాదాల్లో 20మంది చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే నిరంతరం రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలంటూ చేయాలని జిల్లా కలెక్టర్ నిరంతరం సంబంధిత అధికారులకు స్పష్టమైన మార్గదర్శకమైన జారీ చేస్తున్న రోడ్డు భవనాల , పంచాయతి రాజ్ శాఖల తో పాటు హైవేలపై నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అధికారుల మధ్య సమన్వయం లోపిస్తున్నందునే తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారుఅధికారులు గుర్తించిన బ్లాక్ స్పాట్లు ఇవే...హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి వెంట 17 బ్లాక్ స్పాట్లను గుర్తించారు.బ్లాక్ స్పాట్ ప్రాంతాలుగాయాదాద్రి జిల్లాలో చౌటుప్పల్,నల్గొండ జిల్లాలో పెద్దకాపర్తి, చిట్యాల, కట్టంగూర్, ఇనుపాముల, సూర్యాపేట జిల్లాలో టేకుమట్ల, ఎస్వీకాలేజ్ జనగాం ఎక్స్ రోడ్, దురాజ్ పల్లి జంక్షన్, ముకుందాపురం, ఆకుపాముల, కొమరబండ ఎక్స్ రోడ్, కటకమ్మగూడెం, మేళ్లచెరువు ప్రాంతాలు ఉన్నాయి

## రోకలి బండతో మోది భార్యను హత్య చేసిన భర్త

రాత్రి ఇద్దరి మధ్య వివాదం నెలకొని వెంకన్న భార్య పద్మ (40 ) ను రోకలి బండతో తలపై మోదడంతో తో పద్మ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరికి ఒక కూతురు, కుమారుడు కలరు. మృతురాలి తల్లి సీతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్రా భివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మిర్యాలగూడ,నవంబర్ 17. ప్రభాతవార్త:**

ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ 171.5ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు సహచర రోడ్లు!! భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా శెట్టి పాలెం నుండి అవంతిపురం వరకు 74 కోట్ల రూపాయల నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు స్థానిక మున్సిపాలిటీ పరిధిలో 41 కోట్ల రూపాయల బి టి, సి సి రోడ్లు, 15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ తడకమళ్ళ డబల్ రోడ్డులు ఆరు లైన్లుగా మార్చేందుకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో పైవంతెన, మున్సిపాలిటీ ఏరియా, మునిసిపల్ ఆఫీస్ ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన, 31 కోట్ల రూపాయల టీ ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు మురికి కాలువల,రూ 5 కోట్ల తో నిర్మించిన కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాల అదనపు భవనం, రూ 2.25 కోట్లతో నిర్మించిన జూనియర్ కళాశాల అదనపు భవనాన్ని వారు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, వనరులు, ఎత్తిపోత పథకాలను సత్వరమే నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించి ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందించడం దేశ చరిత్రలోనే మంచి పథకమని, ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు పండించిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేసి 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయల తో రహదారుల మంజూరి, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబల్ రోడ్డు నిర్మాణం, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గం 350 కోట్లు హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. తెలంగాణ చరిత్రలోనే 65 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లను చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ 10,500 కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాద్ విజయవాడ, రూ 7600 కోట్లతో హైదరాబాద్ చిట్యాల రహదారి పనులను చేపట్టినట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయల విలువగల హం రోడ్లమంజూరి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుం దూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్ !!బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రావు లు మాట్లాడారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవార్ మంత్రులకు పుష్పగుచ్చాలందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాళే పాటి, ప్రజారోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీరు కందుకూరి వెంకటేశ్వర్లు, ఆర్!!బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, అదనపు ఎస్పి రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న, ఎంపీడీవో శేషగిరి శర్మ, డిప్యూటీ తహసీల్దార్ రజినీకాంత్,ఎంపీ ఓ మాతంగి రమేష్ అధికారులు, ప్రజాప్రతినిదులు గాయం ఉపేందర్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్,పాదిల శ్రీనివాస్, గుండు నరేందర్, మన్యం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

మిల్లులకు తరలించాలని వెంటనే ట్రక్ షీట్, ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు డబ్బులు జమ చేసేలా చూడాలని అధికారులకు సూచించారు.సరైన తేమ శాతం వచ్చినా ధాన్యం కాంటా విషయం లో జాప్యం చేస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.రైతులు ధాన్యమును సరైన తేమ శాతం వచ్చేంతవరకు ఆరబెట్టాలని అలాగే ధాన్యములో మట్టి, తాలు, దుమ్ము, గడ్డి లేకుండా శుభ్రం చేసి నాణ్యమైన ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఇప్పటి వరకు గాంధీనగర్ లో 28 లారీలు, బాలెంల లో 34 లారీలు, యర్కారం లో 6 లారీలు ధాన్యంను మిల్లులకు తరలించటం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించగా ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోడి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ కృష్ణయ్య,ఏ ఓ సందీప్,ఏ ఈ ఓ లు, ఏ పి యం,పి ఏ సి ఎస్ కార్యదర్శులు నాగరాజు, వెంకటరెడ్డి, , నిర్వాహకులు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల దరఖాస్తులు పెండింగ్‌లేకుండా చూడాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు.



సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల దరఖాస్తులను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీపెట్టుకున్న వారికి తగుసమాచారం అందించాలన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో 39దరఖాస్తులను ప్రజలనుంచి స్వీకరించినట్లు తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, మండల స్పెషల్ అధికారులు నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏఓ, అన్నిశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల చట్టాలు - ఆరోగ్యాలపై అవగాహన

*జనగామ టౌన్, నవంబరు 17 ప్రభాతవార్త :*
మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధుల వారోత్స వాలలో భాగంగా సోమవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో



రుద్రమదేవి దేవి వృద్ధాశ్రమంలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యంతోపాటు చురుకైన వృద్ధాప్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.కోదండరాములు, కేథరిన్ వారు వృద్ధులపై వృద్ధుల చట్టాలపై, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యంపట్ల వృద్ధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండ రాములు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సిద్ది మల్లయ్య, మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, బిక్షపతి, రామచంద్రం, సీడీపీఓ, సత్యవతి, సూపర్‌వైజర్ స్వాతి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు, సిబ్బంది, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన రామకృష్ణ పాఠశాల విద్యార్థులు

*బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త :*
రాష్ట్రస్థాయి కబడ్డీకి రామకృష్ణ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్‌బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం స్టేషన్‌ఘనపూర్‌లో జరిగిన జనగామ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో జూనియర్ విభాగంలో బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కటకం లక్ష్మీప్రసన్న, ఇజ్జగిరి దీక్షిత, ఎండీ.సమీర్, దాచేపల్లి సృజల్ డిసెంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల క్రీడ ఉపాధ్యాయురాలు పిన్న మౌనిక, ఉపాధ్యాయులు వేములవాడ భాస్కర్ పాల్గొన్నారు.



## చెట్లు నరికివేతపై ఫిర్యాదు

*బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో పట్టా భూమిలో



అక్రమంగా చెట్లునరికి వేశారని బాధిత రైతు పరిదే మల్లేశం బచ్చన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైతు మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం. పోచన్నపేట రెవెన్యూపరిధి పోచన్నపేట నుండి ఆలేరువైపు రహదారిని ఆనుకొని పక్కనేగల పట్టాభూమిలో పెంచుకున్న చింతచెట్లు, చిలకాం చెట్లులను తాము ఊరిలో లేని సమయంలో అక్రమంగా జెసిబి సహాయంతో నా పక్కనే భూమి గల రైతు నరికి వేయడం జరిగిందన్నారు. కొన్నేళ్లుగా పెంచుకున్న చెట్లను అక్రమంగా నరికివేయడం పై స్థానిక పోలీస్‌స్టేషన్ లోను ఎస్సైకి , రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు, బాధిత రైతు మల్లేశం వెల్లడించారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందచేత

*తరిగొప్పుల, నవంబరు 17 ప్రభాతవార్త :*
తరిగొప్పుల మండలపరిధి అబ్దుల్‌నాగారం గ్రామ నిరుపేద గీతకార్మిక సామాజికవర్గానికి చెందిన మూల అజెందర్‌గౌడ్‌కు అనారోగ్య రిత్యా శస్త్రచికిత్స అవసరంకాగా, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం



తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఒకలక్ష పదివేలురూపాయలు ఎల్‌ఓసి మంజూరు చేయించారు. అట్టి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబీకులకు నాగపురి కిరణ్‌కుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఆపదలో ఆదుకున్న సీఎంతోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, నాగపూరి కిరణ్ కుమార్, పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్, ఉపాధ్యక్షుడు నీలరాజు, పండుగరాజు, ఉదయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ వ్యక్తులపై కేసునమోదు

*బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త :*
రాజస్థాన్‌కు చెందిన హోటల్ వ్యక్తులు గ్రామంలోని మరో హోటల్‌పై దాడికి పాల్పడిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో చోటుచేసుకుంది.. పోచన్నపేట గ్రామానికి చెందిన డి.రాణి కొంతకాలంగా నడిపిన హోటల్‌ను చంపారామ్ అనే వ్యక్తికి అద్దెకు ఇవ్వగా తమ హోటల్ గిరాకి అక్కడకి వెళ్తున్నారనే అక్కసుతో, గతంలో నుండి నడుపుతున్న రాజస్థాన్ బాలాజీ స్వీట్ హౌస్ హోటల్‌కు చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. చంపారామ్ హోటల్‌లో విలువైన వస్తువులు ధ్వంసం చేయడంతో పాటు వారిపై దాడికి పాల్పడ్డారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజస్థాన్ హోటల్‌కు చెందిన రాము గుజార్ దులాడితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్‌కే.హమీద్ తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

*నూతనకల్.. నవంబర్ 17 ప్రభాతవార్త....*
ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన గుణగంటి పరమేష్ మండల కేంద్రానికి వచ్చి వెళుతుండగా బస్టాండ్ సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహ నాలు ఢీకొనడంతో అదుపు తప్పి రోడ్డుమీద పడడంతో



ఎదురుగా వస్తున్న లారీ కాలు మీదగా వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు

## నిడిగొండ లో చాళుక్యుల జైనమన దీప కార్తీక దీపోత్సవం

*రఘునాథ్ పల్లి నవంబర్ 17*
కార్తీకమాస సోమవారం సందర్భంగా మండలంలోని నిడిగొండ గ్రామంలోని శివాలయం సమీపంలో గల కళ్యాణి చాళుక్యుల కాలం నాటి జైన మాన దీప స్తంభ వైభవం అందరికి అందించడానికి గ్రామంలోని యువకులు,మహిళలు, చిన్నారులు,భక్తుల తోడ్పాటుతో దీపారాధన చేయడం జరిగింది.ఎన్నో ఏళ్ళుగా దీప వెలుగులను నోచుకొని దీప స్తంభానికి ఈనాడు మరల ఆవారిత్రక కాంతుల దీప్తితో దర్శించే అవకాశం కలిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గుట్టలను ధ్వంసంచేస్తూ దొరికిన హిటాచీ టిప్పర్లను సీజ్‌చేయాలి

*రఘునాథపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :*
రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో కొన్ని రోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కాంట్రాక్టర్లు మట్టి తొవ్వుకుంటూ హిటాచి టిప్పర్లతో మట్టిని అమ్ముకోవడం జరుగుతుంది. ఈ విషయంపై రఘునాథపల్లి తహసిల్దార్ ఫణికిషోర్‌కు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల నాయకులు పొదల నాగరాజు మాట్లాడుతూ ఆదివారం మండలంలోని అశ్వరావుపల్లి శివారులోని ఎర్రబోడు గుట్ట సర్వేనెంబర్ 241 (ప్రభుత్వ భూమి)లోనుండి కొద్ది రోజులుగా ప్రభుత్వఅధికారుల అండదండలతో హిటాచీతో టిప్పర్లుపెట్టి అక్రమంగా మట్టి తరలిస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లో హైవేకు ఆనుకొని ఉన్న వెంచర్లలో పోసుకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నారని, దీనిపై సంబంధిత అధికారులు చొరవ చేసుకుని గుట్టలను పర్యావరణాన్ని జంతువులను పక్షులను కాపాడాలని ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే హిటాచి టిప్పర్లను సీజ్‌చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య, కడారి ఆంజనేయులు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్, మీసరగండ్ల నరసయ్య, కుమారు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరస్వామికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకపూజలు

*బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రాలలో కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భూపతిరెడ్డి ప్రతిమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకొని కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రతిమని కొడ్వటూరు సిద్దేశ్వరదేవస్థానం ఈవో చిందంవంశీ, ఛైర్మన్ మల్లారెడ్డి మర్యాదపూర్వంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కొడ్వటూరు సిద్దేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారికి మరమ్మతులు



నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం గ్రామపంచాయతీ సమీపంలో ప్రధాన రహదారిపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో సోమవారం మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి ఎలకా ఉమారాణి ప్రత్యేక శ్రద్ధ వహించి గుంతలను పూడిపించారు. వర్షాలకు గుంతలు పెద్దగా ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రధాన రహదారి కావడంతో రద్దీగా ఉంది. దీంతో స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. గుంతలు పడడంతో ఇబ్బంది పడ్డ ప్రయాణికులకు మరమ్మతులు చేపట్టడంతో సౌకర్యంగా ఉంది.

## పర్యటనను విజయవంతం చేయాలి

నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త

నేడు నడిగూడెం మండలంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ నడిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనను ప్రారంభించేందుకు నేడు మధ్యాహ్నం 12 గంటలకు మంత్రి, ఎమ్మెల్యే వస్తున్నందున పార్టీ బాధ్యులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## కరివిరాలలో వనభోజనాలు



నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త:

నడిగూడెం మండలం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కార్తీక మాసం వనభోజనాలు మండలంలోని కరివిరాల గ్రామంలో నిర్వహించారు. పద్మశాలీలు అందరూ కలిసి కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం మండలంలో మొదటిసారి అన్నారు. మండలంలోని పలు గ్రామాల నుండి ఆ సంఘ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో అలరించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా జరుపుకోవాలని అన్నారు. కులవరంగా ఎ సమస్యలు ఉన్న తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోట నాగభూషణం, ఎం. శ్రీనివాస్, నక్క చంద్రం, గంజి యాదగిరి, వెంకటేశ్వర్లు, గురుమూర్తి, లక్ష్మీ నారాయణ, గంజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. నవంబర్ 17 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో పోస్ట్ ఆఫీస్ భవనం నిర్మాణం చేయాలి

కోదాడ, నవంబర్ 17, ప్రభాతవార్త:



పట్టణంలో పోస్ట్ ఆఫీస్కు శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టాలని పట్టణానికి చెందిన అఖిలపక్ష నాయకులు తీర్మానించారు. సోమవారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆవరణలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సొంత భవనం లేక, ఉన్న భవనానికి పార్కింగ్ ప్లేస్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని ఏళ్ల క్రితం పాత పోస్ట్ ఆఫీస్ భవనాన్ని తీసివేసిన ఖాళీ స్థలం అలాగే ఉంది. భవనం నిర్మాణానికి నోచుకోనందున స్థానిక రాజకీయ ప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు కలిసి పోస్ట్ ఆఫీస్ నూతన భవన నిర్మాణ సాధన కమిటీ గా ఏర్పడింది. రాబోయే రోజుల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించే విధంగా అధికారులను సంప్రదింపులు చేయటం కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గంధం బంగారు, రావెళ్ళ సీతారామయ్య, పైడిమర్రి సత్తిబాబు, షేక్ నయీమ్, కుదరవెల్లి బసవయ్య, పొదుగు హుస్సేన్, బొలిశెట్టి కృష్ణయ్య, ఎం ముత్యాలు, రాయిపూడి వెంకటేశ్వరరావు, కనగాల జనార్దన్, ఆర్టిస్ట్ బాబు, వందిరి సత్యనారాయణ, బొల్లు రాంబాబు, ముత్తవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మహోత్సవ ఉత్సవాలు

కోదాడ టౌన్ నవంబర్ 17 ప్రభాతవార్త



కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించుకొని పట్టణంలోని వివిధ దేవాలయాలలో పెద్ద ఎత్తున ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప దేవాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ఆలయం.గుడి రంగనాథ స్వామి దేవాలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లలో పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పా అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆయా దేవాలయాలలో దీపాన్ని వెలిగించి అనంతరం ఆలయంలో జరిగిన అభిషేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారు

## సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయండి.

మఠంపల్లి. నవంబర్ 17 ప్రభాతవార్త.

ఈనెల 20 మరియు 21 తేదీలలో సిపిఐ ఆధ్వర్యంలో నేరేడుచర్ల నుండి ప్రారంభం కానున్న ప్రచార జాతను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 మరియు 21వ తేదీలలో నేరేడుచర్ల మండలం నుండి సిపిఐ ప్రచార జాత ప్రారంభమై అనంతగిరి మండలం వరకు సాగుతుందని సిపిఐ శ్రేణులు వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు వామపక్షవాదులు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి అమరారపు పున్నయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు

కోదాడ వార్త



## ఘనంగా గోపూజ

నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త



:కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని నడిగూడెంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గోపూజ ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులందరూ ప్రత్యేక పూజలు చేసి గోమాత చుట్టూ ప్రదక్షిణలు చేశారు.కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎంపీ రమణారావు, మహేష్, అప్పారావు , దివ్వెల శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ బాలాజీ నాయక్ విజయ రామారావు మందిర పూజారి రాజశేఖర్ శర్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నడిగూడెం బృందావనపురం గ్రామాల పరిధిలోని అయ్యప్ప మాలదారులకు సోమవారం సాయి అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు.

## ఆలయాల్లో ఘనంగా అభిషేకాలు

నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త




:మండలంలోని వివిధ గ్రామాలలో కార్తీక సోమవారం పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఘనంగా, భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామ స్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో పరమేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించడం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ పూజా కార్యక్రమాలు చేపట్టారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప మాల ధారలకు అన్నదానం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప మాల ధారలు పాల్గొన్నారు. రత్నవరం, సిరిపురం, రామాపురం, శ్రీరంగాపురం, చాకిరాల తదితర గ్రామాలలోని ఆలయాలలో కార్తీక మాస వేడుకలు ఘనంగా జరిగాయి. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ప్రారంభానికి సిద్ధమైన గ్రామ పంచాయతీ భవనం

నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన నడిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ పక్కా భవనం ప్రారంభానికి సిద్ధమైంది. నేడు రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయలు మంజూరు కావడంతో పక్కా భవనాన్ని నిర్మించారు. గతంలో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం దెబ్బ తినడంతో కొత్తగా గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించి ప్రారంభానికి సిద్ధం చేశారు. ఈ మేరకు అధికారులు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేశారు.



# మత్స్యకారుల కుటుంబాలలో సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యం





నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త నవంబర్ 17** మత్స్యకారుల కుటుంబాలలో సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నదని , ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం నాగార్జునసాగర్ జలాశయంలో 27 లక్షల ఉచిత చేప పిల్లల పంపిణీ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ నేపథ్యంలో ముందుగా సోమవారం 10 లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశారు, ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, వారికి, జిల్లా మత్స్యశాఖ అధికారి పూల బొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు, స్థానిక మత్స్యకారుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు సాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఆ తరువాత మత్స్యశాఖ అధికారులు మరియు మత్స్యకారులతో కలిసి, గంగమ్మ వడిలో పసుపు కుంకుమ పువ్వులు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆ తరువాత కృష్ణా నదిలో చేప పిల్లలను విడుదల చేశారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు మత్స్యకారుల అభివృద్ధికి తాను ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లలను వేసి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు నాగార్జునసాగర్ కృష్ణ నదిలో చేప పిల్లల పంపిణీ చేయడం జరిగిందన్నారు, చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాల్లో వారిఅభివృద్ధికి అండ తోడ్పడు తాయని ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లలను పూర్తిగా స్థాయిలో లెక్కించి విడుదల చేసే వరకు మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు అందు బాటులో ఉండాలనరు చేప పిల్లల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులకు తెలియ పరచాలన్నారు, పంపిణీలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు, మొత్తం చేప పిల్లలు27, లక్షలు అందులో రోహు13 లక్షల 50 వేలు, కట్ల10 లక్షల80 వేలు, మిరగల రెండు లక్షల 70 వేలు, విడుదల చేస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం చాలా సంతోషకరం మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడు తున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కి ప్రభుత్వానికి, మత్స్యశాఖ అధికారులకు, సంఘ సభ్యుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకురి రాంబాబు, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ఓబిసి నాయకులు జంగన్న, జిల్లా మత్స్యశాఖ సూపరింటెంట్ శ్రీను, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రవి, ఫీల్డ్ ఆఫీసర్స్ అలీ, కిషోర్, రఘురామ్, మధు నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం కార్యదర్శి కందల తాతారావు, ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్, మాజీ అధ్యక్షులు కోడా అప్పారావు, కమిటీ నెంబర్ లు, సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘువీర్ రెడ్డి

పెద్దవూర నవంబర్ 17 ప్రభాతవార్త



పెద్దవూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరి గౌడ్ కుమార్తె వివాహ సందర్భంగా నూతనవధూవరులను నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆశీర్వదించడానికి వచ్చిన సందర్భంగా సోమ వారం నాగార్జునసాగర్ నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలతో కలసి ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో సాగర్ వైన్స్ ప్రసాద్, మిట్టపల్లి కిరణ్ కుమార్ నడ్డి అంజనేయులు పగడాల నాగరాజు జ్యోతి కృష్ణ ఊరవెంకన్న కిలారి మురళిబొడ్డు వెంకట్ కోట అంజి పద్మా రెడ్డి ఉంగరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**నిడమనూరు ప్రభాతవార్త నవంబర్17** ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మద్దతు ధర పొంది సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెనిగండ్ల ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుచేసిన రాజన్న గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వము మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని రైతులను నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సద్వినియం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, వెనిగండ్ల సహకార సంఘం చైర్మన్ కె.వి.రామారావు, తాసిల్దార్ కృష్ణయ్య, ఏవో, ముని కృష్ణయ్య, సీఈఓ నల పరాజు వెంకన్న, ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి పోలె దేవిడ్, బత్తుల అశోక్, కోట్ల సైదయ్య బత్తుల, నరేందర్, రవి, జంగిలి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్17



మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామపంచాయతీ లో కోట మైసమ్మ ఆలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు మంగళ వారంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, సోమవారం బలిహరణ, కుంభ నైవేద్యం కార్యక్రమాలు నిర్వహించినారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుపుతున్నట్లు ఈవో నవీన్, ఆలయ చైర్మన్ చెవిటి ఆంజనేయులు పేర్కొన్నారు భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో డిజిటల్ చెల్లింపులు

సైబర్ మోసాలపై ఆర్ బి ఐ అవగాహన కార్యక్రమం.

**యాదగిరిగుట్ట, నవంబర్ 17,ప్రభాతవార్త** యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్, జిల్లా లీడ్ బ్యాంక్, యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఇబిఏటి ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎన్ ఇ ఫ్ టి, ఆర్ టి జి ఎస్, ఐ ఎం పి ఎస్, యూ పి ఐ, బి బి పి ఎస్, ఏ టి ఎం కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి వివిధ డిజిటల్ చెల్లింపు విధానాలపై వివరంగా అవగాహన కల్పించబడింది. అంతేకాకుండా, ప్రస్తుత కాలంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ మోసాలు, క్యూ ఆర్ కోడ్ స్కామ్, లాటరీ స్కామ్, డిజిటల్ అరెస్టు, అధిక వడ్డీ వాగ్దానాలతో జరిగే మోసాల వంటి అంశాలపై ఉదాహరణలతో సమాచారం అందించారు. ఎలాంటి సైబర్ మోసం ఎదురైన వెంటనే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలని, అలాగే ఓ టి పి, పి ఐ న్, యూ పి ఐ పిఐన్ వంటి సున్నితమైన వివరాలు ఎవరితో పంచుకోకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కే. శివరామకృష్ణ, ఆర్ బి ఐ అధికారులు జయరాజ్, వెంకటరమణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ రామానాయుడు, అధ్యాపక బృందం, సి ఫ్ ల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలునూతనకల్.. నవంబర్ 17



ప్రభాతవార్త.... ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన గుణగంటి పరమేష్ మండల కేంద్రానికి వచ్చి వెళుతుండగా బస్టాండ్ సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో అదుపుతప్పి రోడ్డుమీద పడడంతో ఎదురుగా వస్తున్న లారీ కాలు మీదగా వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నిడమనూరు ప్రభాతవార్త నవంబర్17



నిడమనూరు మండలంలోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని సోమవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించినారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంకతి వెంకటరమణ, మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, అంకతి కృష్ణయ్య, పోలె దేవిడ్ నందికొండ మట్టారెడ్డి, కోట్ల సైదయ్య, ఏ.ఈ ఓ, అనిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలి

## హోటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బాలునాయక్



**కొండమల్లేపల్లి, 17 నవంబర్, ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి హోటల్ ను సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని మాల్గిరెడ్డి యాదగిరిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలకు హోటల్స్ నాణ్యమైన ఆహార సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువతలో వ్యాపార సృష్టి, స్వయం ఉపాధి అవకాశాలు పెరగడం సమాజ అభివృద్ధికి సానుకూల సూచిక అని పేర్కొన్నారు స్థానిక యువతకు ఉపాధి కల్పించే దిశగా హోటల్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని అభినందించారు. అనంతరం హోటల్ యజమాని మాల్గి రెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎస్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, చందంపేట పిఏసిఎస్ చైర్మన్ నరసింహారెడ్డి, చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కామల వెంకటయ్య, మాడుగుల యాదగిరి లక్ష్మీనారాయణ, కొణిదల వెంకటయ్య, కందుల వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట్ల గ్రామంలో శోకం

## మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను కన్నుమూత



**కొండమల్లేపల్లి, 17 నవంబర్, ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను (శ్రీను) మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గత కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయ నను కుటుంబ సభ్యులు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సామాజిక న్యాయం, అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న అనుబంధం విశేషం. దళిత దండోరా ఉద్యమ నేత, జాతి పక్షాన అలుపెరుగని పోరాట యోధుడు, యువతకు ఉద్యమంలో ఎంతో ధైర్యం చెప్పిన ధైర్యశాలి, గ్రామంలో , మండలంలో మాదిగ మహానాడు నాయకుడిగా, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా ప్రజలకు సేవలు అందించారు. పేదల హక్కుల కోసం, వంచిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా నిలిచిపోయింది. మాజీ సర్పంచ్‌గా పనిచేసిన కాలంలో గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ముందుండిన ప్రజానాయకుడిగా శ్రీను పేరుగాంచారు. ఆయన మరణం చింతకుంట్ల గ్రామానికి, మాదిగ మహానాడుకు, కాంగ్రెస్ నాయకులకు పెద్ద లోటు అని స్థానికులు పేర్కొన్నారు.

# నేడు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**కొండమల్లేపల్లి, 17 నవంబర్, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మార్కెట్ యార్డ్ దేవరకొండ నందు మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బాలునాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేయ నున్నారని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు అందరూ లబ్ధిదారులకు సమాచారాన్ని తెలియజేయాలని, అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# బస్సు ప్రచార జాతను విజయవంతం చేయండి

**చండూరు ,17 నవంబర్, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ(్) వంద సంవత్సరాల సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ఈనెల 15న గద్వాల నుండి ప్రారంభమైన బస్సు ప్రచార జాత మంగళవారం చండూరు మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా బస్సు జాతాను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య పిలుపునిచ్చారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మహత్తర చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో జరుగు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నేతృత్వంలో బయలుదేరిన బస్సు జాత చండూరు మండలానికి వస్తున్న తరుణంలో సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, పార్టీ జిల్లా సమితి సభ్యులు తిప్పర్తి రాములు, మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య బొడ్డు వెంకటేశ్వర్లు, బరిగల వెంకటేష్,జిల్లా శ్రీను, దోటి వెంకన్న, బండమీది వెంకటేశం, పి హెచ్ ఉపయ్య, గంటా రమేష్, ఇరిగి సంజీవ.. తదితరులు పాల్గొన్నారు

# అత్యంత వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం.

**చండూరు రూరల్17 నవంబర్, ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం త్రయోదశి సోమవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శివ కేశవులకు అత్యంత పవిత్ర కార్తీక మాసంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తే పుణ్యం వస్తుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పున్న వేణు, శ్రీకాంత్ సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సామ యాధవరెడ్డిసుజాత, ఉపాధ్యక్షులు పాశం నర్సిరెడ్డిపద్మ, నల్ల కృష్ణయ్య హరిత, చొప్పరి లింగయ్యకవిత, ఒట్టి సత్తయ్య పద్మ, చొప్పరి యావయ్య మంగమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళెం సురేందర్ రెడ్డి, సామ రామ్ రెడ్డి, కారింగు రాజు గౌడ్, చొప్పరి నరసింహ , చొప్పరి యాదయ్యా తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు వార్త

# వెల్మకన్య గ్రామంలో సిపిఎం నేత గంగనబోయిన సత్తయ్యకు కన్నీరుమన్నానాలు

**గట్టుపల్ ప్రభాతవార్త 17**



గట్టుప్పల్ మండలం వెల్మకన్య గ్రామానికి చెందిన సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా, మాజీ ఎంపీటీసీగా ప్రజాసేవలో నిలిచిన గంగనబోయిన సత్తయ్య ఇక లేరు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు విషాదలోకంలో మునిగిపోయారు. ముఖ్యంగా ఈరోజు పెద్ద కుమార్తె భవాని తలకొరివి పెట్టే వేళ, గ్రామం అంతా కమ్ముకున్న విషాద వాతావరణం మరింత దుఃఖాన్ని నింపింది. కన్నీరుమున్నీరు కార్చుకుంటూ ప్రజలు సత్తయ్యకు చివరి వీడ్కోలు పలికారు. సత్తయ్య ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడిగా అందరికీ ఆదర్శం. గ్రామాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మర్చిపోలేనిదని గ్రామస్తులు స్మరించుకున్నారు. తరువాత ఆయన అంత్యక్రియలను స్వగ్రామంలో ఆటపాటల మధ్య, ఎర్రజెండాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు, గ్రామ ప్రజలు, స్థానిక కళాకారులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ప్రజా సేవలో చిరస్మరణీయమైన కామ్రేడ్ సత్తయ్య మరణం తీరనిలోటు.

# ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు

**చండూరు, 17 నవంబర్, ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్ బిజెపి నాయకులు మన్నెం ప్రవీణ్ తండ్రి మన్నెం యాదయ్య మరణించగా మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం భౌతిక కాయాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, మున్సిపల్ పార్టీ నాయకుల సహకారంతో 25 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు. ఎల్లవేళలా వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బిజెపి నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి, బోడ ఆంజనేయులు, సోమ నరసింహా, మంచుకొండ చిన బిక్షమయ్య, అన్నెపర్తి యాదగిరి, సముద్రాల వెంకన్న, భూతరాజు శ్రీహరి, తడకమళ్ళ శ్రీధర్, నకిరెకంటి లింగస్వామి, రావిరాల శ్రీను, చిలుకూరి అశోక్, భూతరాజు స్వామి, సోమ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రజనీకాంత్ నియామకం

**కొండమల్లేపల్లి, 17 నవంబర్, ప్రభాతవార్త:** నల్లగొండలో జరిగిన బిసి రాజ్యాధికార సమావేశం లో భాగంగా బీసీ రాజ్యాధికార సమితి దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా కర్ణకంటి రజనీకాంత్ ను నియమించడం జరిగిందని జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ బీసీలకు అన్ని రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా బీసీ లకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు మంజూరు చేసి బీసీ ల ఆర్థిక అభివృద్ధి కి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కిరణ్, రాజు, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.



# భారత గడ్డపై సీపీఐ 100 ఏళ్ల ప్రస్థానం

**డిసెంబర్ 26న, ఖమ్మంలో 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలు...**

**లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి.**

**సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి**



**డిండి, నవంబర్ 17, ప్రభాతవార్త,** పేదల పక్షాన నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 1925 డిసెంబర్ 26న, ఆవిర్భవించి నేటికీ భారత గడ్డపై 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26 న, ఖమ్మంలో లక్షలాది మందితో జరిగేసీపీఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పల్లా వెంకట్ రెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ల చరిత్రను ప్రజానీకానికి చాటెం దుకు, 100 ఏళ్ల ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15 న, గద్వాల్ లో ప్రారంబమైన బస్సు జాత సోమవారం డిండి మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జాతాకు పెద్ద ఎత్తున స్వాగతం పలికి, జాతకు నాయకత్వం వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహా, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలను శాలువా పూలమాలలతో సన్మానించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి రాజీవ్ గాంధీ చౌరస్థలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లా డుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు. 100 ఏళ్ల ఉత్సవాల సందర్భంగా పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో గత సంవత్సరం 26 న ప్రారంభమై దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సహంగా జరుగుతున్నాయని అన్నారు. బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తి కి రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారాని అన్నారు. ఎన్ని నిర్బంధాలు చేసిన జైలలో పెట్టిన అలుపెరగకుండా కార్మిక విద్యార్థి యువజన రైతు మహిళా ప్రజా సంఘాల నిర్మించి వ్యక్తచాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని ఆయన అన్నారు దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నద న్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి గద్దె దించడానికి జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని గుర్తు చేశారు ఆనాటి సాయిధ పోరాటమే అనేక ఉద్యమాలకు నిలువై అనేకమంది వీరులకు జన్మనిచ్చిందని ఆ స్ఫూర్తితోనే నేటికీ పోరాట గడ్డగా బాసిల్లుతున్నదని అన్నారు. పాలకులు భూసంస్కరణ చట్టం గరీబి హటావో బ్యాంకుల జాతీయకరణ అనేక సంస్కరణలను చేయాల్సి వచ్చిందని పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ సీతారామ ప్రాజెక్ట్ లాంటి అనేక ప్రాజెక్టుల సాధనలో పెరుగని పోరాటం సిపిఐ చేసిందని తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థకు పరిరక్షించేందుకు కార్మికుల సమస్యల పైన అలుపెరుగని పోరాటాలు నిర్వహించింది సిపిఐ అన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల నర్సింహా, సీపీఐ ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం లు మాట్లాడుతూ 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని వేట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయలేదని దేశంలో ప్రజల మధ్య మత విదేశాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టు కుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐరాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బొడ్డుపల్లి వెంకటరమణ, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు రవీంద్ర శర్మ, వెంకటేశ్వర్లు, సోమిడి శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్, జిల్లా సమితి సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి, నూనె రామస్వామి, వల్లమల్ల ఆంజనేయులు, పల్లా రంగారెడ్డి, నాయకులు కామేపల్లి కళ్యాణ్, ఎనమళ్ళ నవీన్, సూరిగి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ఆరోగ్యంగా ఉంచడంమే ప్రభుత్వ లక్ష్యం

**.మంత్రి సీతక్క.**

**పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం.**

**అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహణ.**

**కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.**

**ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతీరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లి దండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందించ డానికి చర్యలు తీసుకుంటమని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చోరువ చూపాలని అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిరక్ష్యంగ్ల చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలి వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఎంత కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీ.లీ లీటర్ల పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





**కట్టంగూర్, నవంబర్ 17, ప్రభాతవార్త,** యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో నారగూడెంనకు చెందిన అంతటి సతీష్ గౌడ్ సరిత దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన మందుల దుకాణాన్ని ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మందుల దుకాణంలో వినియోగదారులకు నాణ్యమైన మందులను విక్రయించాలని, పేదల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే వీరేషాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహగౌడ్, గట్టిగొర్ల సత్తయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మర్రి రాజరత్నం, ముక్కామల శేఖర్, ముక్కామల సత్తయ్య, రెడ్డిపల్లి వీరస్వామి, కానుగు లింగయ్య, కానుగు శ్రీను, ఐతగోని సైదులుగౌడ్ స్వామి, మద్దెల గణేష్, ఐతగోని మల్లిఖార్జున్ గౌడ్, తేలు వసంత, పొడిచేటి మంజుల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పసర లోపుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సర మేడారం వెళ్లే రోడ్లో, 163వ జాతీయ రహదారి చౌరస్తా కి ఇరువైపులా ఉన్న షాపులను ములుగు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేందర్, ఫుడ్ సేఫ్టీ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ నేతృత్వంలో సోమవారం సాయంత్రం సమయంలో తనిఖీలు నిర్వహించారు. స్వీట్ హౌస్, ఫాస్ట్ ఫుడ్ హోటల్స్ లను బేకరీలలో ఉండే వివిధ ఆహార పదార్థాలను అలాగే కిరాణా షాపులలో ఉండే నిత్యవసర సరుకులను ఆయిల్ ప్యాకెట్లను పరిశీలించారు. కిరాణా షాపులలో ఉండే పల్లి పట్టి బాక్సులను, ఆయిల్ ప్యాకెట్లను ఆహార పదార్థాలకు సంబంధించిన శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, పసర లో ఉన్న షాప్ యజమానులకు ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ల గురించి, ఆహార పదార్థాల పై అవగాహన కల్పించామని అన్నారు. ఆహార పదార్థాల ప్రమాణాలు పాటించకుండా కలుషిత పదార్థాలను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. షాప్ యజమానులకు తగు సూచనలు జారీ చేశారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి (పెద్ద అడిశర్ల పల్లి)17 నవంబర్ ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి రాయితీతో చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి పెద్ద చెరువులలో 1లక్షల80 వేయిలు చేప పిల్లలను వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారి ఆర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు వారి కుటుంబాలకు జీవనో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్య క్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు . రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభప్రదం నామమని పేర్కొన్నారు. అలాగే చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సూచించారు, ఈ కార్యక్రమంలోఆయన వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారాం, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కనుకు వెంకటనారాయణ, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు డైరెక్టర్లు వెలుగు రవి ముదిరాజ్,శ్రీను, లక్షి ృ, వీరయ్య, ఎప్టిఓ మారయ్య, ఎమ్మార్వో, ఎంపీడీవో, పార్టీ మండల అధ్యక్షులు



అంగరేకులు నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, సిరాజ్ ఖాన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్, యాది గౌడ్, గోవర్ధన్, నర్సిరెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, కాసరపు శ్రీనివాస్, ముచ్చర్ల యాదగిరి, మాస భాస్కర్, ఎలిమినేటి నరసింహ, మహమ్మద్ జహంగీర్, రవి నాయక్, హరి నాయక్, జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, సలీం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మొక్తాల శేఖర్ ముదిరాజ్, సొసైటీ కార్యదర్శి మేకల నరసింహ, ఉపాధ్యక్షులు కొప్పెర సైదులు, సంఘం నాయకులు కాటమోని శ్రీశైలం, మేకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# వారం రోజులుగా మిల్లు బయటే ధాన్యం లారీ

## పడిగాపులు పడుతున్న రైతులు



**తిప్పర్తి , నవంబర్ 17 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ఖరీదు చేసిన ధాన్యాన్ని మిల్లు యజమాని తిరస్కరించడంతో వారం రోజులుగా లారీ మిల్లు బయటే ఉంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాలలోకి వెళితే....నల్గొండ మండలం శేషమ్మగూడ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే ఇదే గ్రామానికి చెందిన రైతులు పేర్ల నాగమ్మ 352 బస్తాలు, బొజ్జ శ్రీను 356 బస్తాలు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారు. తేమ శాతం, తాలును పరిశీలించిన అనంతరం నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీ ద్వారా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి





గ్రామంలోని సాయి వెంకటేశ్వర మిల్లుకు తరలించారు. ఇక్కడ మిల్లు యజమాని ధాన్యం బాగా లేదని తిరస్కరించారు. ఈనెల 13వ తేదీన కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుకు తరలించిన లారీ వారం రోజులుగా బయటనే ఉంచారు. దీంతో రైతులు మిల్లు ముందు పడిగాపులు పడుతున్నారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తెలిసిన నాయకులను కలుస్తూ మొరపెట్టుకుంటూ పడరాని పాట్లు పడుతున్నారు. అయినా మిల్లు యజమాని కనికరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం దిగుమతి చేసుకోకుండా మిల్లు యాజమాన్యం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ధాన్యం బాగా లేకుంటే కొంత కట్ చేసుకోమని కోరినప్పటికీ యజమాని అందుకు అంగీకరించడం లేదని రైతులు వాపోయారు. తమకు న్యాయం చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహెబ్ మృతికి నివాళులు

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)17 నవంబర్ ప్రభాతవార్త:** దేవరకొండ జామి యాతుల్ ఉలేమా నేత, ప్రముఖ ముస్లిం మత పెద్ద ముఫ్తి మొహమ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహెబ్ అకస్మిక మరణం దేవరకొండ ముస్లిం సమాజంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఫ్తి సాహెబ్ యొక్క సరళమైన జీవన విధానం, ఆధ్యాత్మిక సేవలను స్మరించుకున్నారు. సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరవలేనిదని వారు అభిప్రాయపడ్డారు. ముఫ్తి



జావిద్ హుస్సేన్ ఖాస్మి సాహెబ్ సమాజానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, ఆయన మరణం ముస్లిం సమాజానికి పెద్ద లోటని వారు పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు, ప్రజలు పాల్గొని ముఫ్తి సాహెబ్‌కు నివాళులు అర్పించారు.




# శేషమ్మగూడెం పింఛన్ లబ్ధిదారుల గ్రీవెన్స్ డే లో వినతి

### బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



**నల్గొండ రూరల్ నవంబర్ 17, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని 03 వ వార్డు శేషమ్మగూడెం గ్రామం మరియు సమీపంలోని ఎస్టీ కాలనీలో నివసిస్తున్న వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళకు సంబందించిన పెన్షన్ తమ గ్రామ పరిధిలోని నెలసరి రెండు, మూడు రోజులు పింఛన్ పంపిణీ చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ కోరారు. శేషమ్మగూడెం పింఛన్ లబ్ధిదారుల ప్రతి నెల పింఛన్ కొరకు నల్గొండ పట్టణంలోని 45 వార్డు రాంనగర్, బొట్టుగూడలో ఇస్తున్న పింఛన్ కొరకు సుమారు 10 కిలోమీటర్ల దూరం వెళ్తున్న తరణంలో వృద్ధులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈరోజు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కలిసి వారి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వృద్ధులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

# దాచేపల్లి పద్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్




**చింతపల్లి.( పెద్ద అడిశర్ల పల్లి )17 నవంబర్ ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలో దాచేపల్లి మధు మాతృమూర్తి దాచేపల్లి పద్మ మృతి చాలా బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ విచారం వ్యక్తం చేశారు. పద్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కుటుంబానికి జరిగిన నష్టం భర్తీ చేయ లేనిదని, భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కుటుంబ సభ్యులకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే గారితో పాటు మాజీ సర్పంచ్ ముచర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశ్వర స్వామి గిరి ప్రదక్షణ

**తుర్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అతి పురాతన మహిమగల చంద్రాయన్ గుట్ట చెన్న కేశ్వర స్వామి ఆలయ గిరి ప్రదక్షి ణను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గిరి ప్రదక్షణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జైని చంద్రశేఖర్ గుప్త సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోగుల నరసింహులు, పలుగుల వెంకటేశం, డాకూరి రమేష్, డాకురి పాండు, దుబ్బాక భాస్కర్, దుబ్బాక రవి ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**:సంఘం జిల్లా కన్వీనర్ కందుల హనుమంతు**

*రామన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త*

ఈనెల 25న కరీంనగర్ లో జరిగే మత్స్య కారుల మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కన్వీనర్ కందుల హనుమంతు పిలుపునిచ్చారు. సోమవారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమ సామాజిక భద్రతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వచ్చే బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించి ఖర్చు చేయాలని, మత్స్యకార్మ జీవితపద్ధతకు ఇన్సూరెన్స్ ఎక్స్గ్రేషియా 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 10 హోల్సేల్ 100 రిటైల్ చేపల మార్కెట్లు నిర్మించాలని, మత్స్య సంపదకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రతి మత్స్య సొసైటీ కి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం



ఇవ్వాలన్నారు. శాటిలైట్ ద్వారా చెరువుల కుంటలను, నీటి వనరుల వద్ద సర్వే చేసి ఎ. ఫ్టి.ఎల్ ను గుర్తించి హద్దు రాళ్ళు ఏర్పాటు చేయాలని, మచ్చ మహిళా గ్రూపుల నేను పునరుద్ధరించాలని గ్రూపుకు 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ మహిళా సొసైటీ ఉపాధ్యక్షురాలు రేపాక పోచమ్మ, యేట భాగ్యమ్మ, డైరెక్టర్ కందుల లలిత, కందుల లక్ష్మి, కందుల రాములమ్మ, కేశపోయిన ఇందిరమ్మ, యాట అనసూయ, యాట సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

## మునిపంపుల పల్లివాడ గ్రామాలకు గ్రామ పాలనాధికారి ని నియమించాలి

**:సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

*రామన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త*

గ్రామాలకు గ్రామ పాలనాధికారి (జిపిఓ )లను నియమించి ప్రజల సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు నెలకొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు క్షేత్రస్థాయిలో పరిపాలన అందించేందుకు ఇటీవల ప్రభుత్వం నియమించిన గ్రామ పాలనాధికారులు(జిపివో) లను మండలంలో అన్ని గ్రామాలకు కేటాయించి ఈ రెండు గ్రామాలకు నియమించలేదని తెలిపారు. దీంతో వివిధ ధ్రువీకరణ పత్రాలు,రెవిన్యూ సమస్యలు పరిశీలన చేసేవారు లేక ప్రజల స్థానిక తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని,



ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు జిపిఓలను నియమించి ఈ గ్రామాల్లో నియమించకపోవడం సరికాదని వెంటనే ప్రభుత్వం స్పందించి మునిపంపుల పల్లివాడ గ్రామాలకు గ్రామ పరిపాలన అధికారులను కేటాయించి ప్రజల సమస్యను పరిష్కారం చేయాలన్నారు. లేనిపక్షంలో ఇరు గ్రామాల ప్రజలతోపెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్,గ్రామ శాఖ నాయకులు మేడి ముకుంద, బూడిద మధు, తుర్కపల్లి నరేష్, బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బీమా పాలసీతో ఎంతో మేలు జరుగుతుంది

**:నల్గొండ నార్త్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ సైది రెడ్డి**

*రామన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త*

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బీమా పాలసీలతో కుటుంబాలకు మేలు కలుగుతుందని నల్గొండ నార్త్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోస్ట్స్ సైది రెడ్డి సూచించారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తుంగ గోవర్ధన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన జీఏజీ పాలసీ తీసుకోవడంతో ఆయన కుటుంబసభ్యులకు రూ.15 లక్షల బీమాకు సంబంధించిన చెక్కును ఆయన భార్య తుంగ రాధకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి



65 ఏండ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట పోస్ట్ మాస్టర్ మురళి, సంతోష్ రునావల్, మేనేజర్ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వెంకటేష్, మెయిల్ ఓవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిమగల దేవుడు భీమ లింగేశ్వరుడు

**భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి**



*వలిగొండ నవంబర్ 17 ప్రభాతవార్త:*

మహిమగల దేవుడు భీమ లింగేశ్వరుడని శాసనసభ్యులు శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మండలంలోని సంగం గ్రామం మూసీ నదిలో మూడు నదుల సంగమం వద్ద వెలసిన భీమ లింగేశ్వర స్వామికి గతంలో ఎన్నడు జరగని కళ్యాణాన్ని మొదటి వార్షికోత్సవ కళ్యాణంగా భావించి సోమవారం వేలాది భక్తుల సమక్షంలో పార్వతీ సమేత భీమ లింగేశ్వర స్వామి కళ్యాణంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నేత్రానంద దాయకంగా కళ్యాణం నిర్వహించిన గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళన కోసం భీమలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన భీమ లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలను అందిస్తామని అన్నారు. భీమ లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సంగం గ్రామ ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు అనేక విధాలుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో గ్రామ ప్రజలు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భీమ లింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందే విధంగా చూస్తానని, ఐ లెవెల్ వంతెన కోసం త్వరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి పనులు ప్రారంభించే విధంగా చూస్తానని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా పార్టీల కతీతంగా సహకరించాలని సూచించారు.

..నాగపడిగా అందజేత

భీమలింగేశ్వర స్వామికి సంగం గ్రామానికి చెందిన రావు వసంత వెంకటేశ్వరరావు దంపతులు 69 వేల రూపాయల విలువగల నాగపడగను స్వామివారి కి అర్పించారు. ..షెడ్ నిర్మాణానికి చేయూత. భీమ లింగేశ్వర స్వామి కి షెడ్ నిర్మాణం కొరకు భీమిలి మహేందర్ రెడ్డి 4 లక్షల రూపాయలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

*భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త:*

విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గజ్జి కుమార్ తండ్రి యాదగిరి తన వ్యవసాయ బావి వద్ద గడ్డిమేస్తున్న సమయంలో పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు కంచె నిర్మించకపోవడంతో షాక్ తగిలి మృతి చెందినట్లు సుమారు 80 వేల వరకు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.ప్రభుత్వ అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



# భువనగిరి వార్త

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భక్తులు

*రామన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త*



నిదానపల్లి గ్రామంలో వెలసిన స్వయంభూ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా భక్తులు సోమవారం అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయ ప్రాంగణం వైపు పోటెత్తారు.ఆలయ పరిసరాల్లో భక్తజనం భక్తిశ్రద్ధలతో ఉదయం నుండే శివ లింగాభిషేకాలు, ప్రత్యేక పూజలు, కార్తిక దీపారాధన కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించడంతో భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. మహిళలు ఆలయాల ముందు కార్తిక దీపాలను వెలిగించి, శివుడికి నమస్కారార్పనలు చేశారు, పుణ్యస్నానాలు, ఉపవాసాలు, పారాయణలు, శివనామస్మరణలతో ఆ ప్రాంగణం మారుమోగిపోయింది. "ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది.

## పెండింగ్ లేకుండా అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి**



*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అభ్యర్థనలు, సమస్యలను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావులు సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల పౌరులు తమ సమస్యలను అధికారులు ముందుంచగా, మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. ప్రజలకు సంబంధించిన ఏ అంశం కూడా పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించి నివేదికలు సమర్పించాలని వారు సూచించారు.విభాగాల వారీగా అందిన దరఖాస్తులు ఇలా ఉన్నాయి:రెవెన్యూ శాఖలో 29,ఎస్సీ వెల్ఫేర్ 4,జిల్లా పంచాయతీ 2,ఎంప్లాయిమెంట్ టీమ్ లో 1,మత్స్య శాఖ లో 1,మార్కెటింగ్ శాఖలో 1,ఆర్‌టీసీ లో 1,చీఫ్ ప్లానింగ్ 1,పోలీస్ శాఖలో 1 చొప్పున అర్జీలు అధికారులకు అందాయి.ప్రతి శాఖ తమ తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిశీలించి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను అదనపు కలెక్టర్లు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ విధమైన ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ జయమ్మ, జడ్పీ సీఈఓ శోభారాణి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో బాడీ ఫ్రీజర్ కోసం మిల్లర్స్ 25 లక్షలు విరాళం

.మంత్రులకు చెక్కు అందజేత

*మిర్యాలగూడ. నవంబర్ 17 ప్రభాతవార్త*

చనిపోయిన మృతుదేహాలను భద్రపరిచేందుకు అవసరమైన బాడీ ఫ్రిజర్ల కోసం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున 25 లక్షల ఆర్థిక సహాయం చెక్కు ను సోమవారం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు అందజేశారు. ఈ నిధులతో నాలుగు ఫ్రిజర్ల ను కొనుగోలు చేసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలని మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణ చౌదరి,రాష్ట్ర ఉపాధ్యక్షులు




కర్నాటి రమేష్ లు కోరారు. పేదల మృత దేహాలను భద్రపర్చేందుకు ఈ ఫ్రీజర్ లు ఉపయోగ పడుతాయని, మిల్లర్లు తమ వంతుగా సహాయం అందించారని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన మిల్లర్స్ కు మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, కార్యదర్శి2 పోలిశెట్టి ధనంజయ, కోశాధికారి గందె రాము తదితరులు పాల్గొన్నారు.




## శాస్త్రోక్తంగా నంది విగ్రహ ప్రతిష్ట

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం పరిధిలో ని ఉట్లపల్లి గ్రామ శివాలయంలో సోమవారం నంది విగ్రహం పునఃప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. దాతలు మేడ సురేందర్ రెడ్డి, ఆవుల అనంతరెడ్డి దంపతులతో పాటు ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి లు వేద పండితులతో కలిసి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయ్ సింహారెడ్డి, నాయకులు తూడి సురేందర్ రెడ్డి, బట్టు నాగయ్య, బత్తుల సాయి ప్రసన్న, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగయ్య, షేక్ నాగుర్ హుస్సేన్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, సైదులు, బొంగరాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



*మోత్కూర్ నవంబర్ 17 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం జామ చెట్ల బావి గ్రామాల మధ్యన బీటీ రోడ్డు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయకుండా నిరక్ష్యం చేసి కనీసం కొండాపురం జామ చెట్ల బావి గ్రామాల మధ్యన రోడ్డు నిర్మించలేదని ఈ ప్రాంతానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం 15 కోట్ల రూపాయలు నిధులతో బీటీ రోడ్డు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన అనుభవంతో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. రోడ్డు నిర్మాణం తో పాటు సిసి రోడ్ల నిర్మాణం మరియు బిక్కిరి నుండి జామ చెట్లు బావి వరకు మట్టి రోడ్డు నిర్మాణం కూడా పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి డాక్టర్ జి లక్షి ్మ నరసింహ రెడ్డి,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్ర గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీ స్ మల్లికార్జున్ గౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్, బీసు భాష గౌడ్, కౌన్సిలర్ డబ్బేటి విజయ మున్సిపల్ కమిషనర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రెండు గ్రామాల ప్రజలు హర్షం కాంగ్రెస్ శ్రేణులు నూతన ఉత్తేజ మ్ స్వాతంత్రం సిద్ధించి, 80 సంవత్సరాలు పూర్తి కావస్తున్న రోడ్డు రవాణా సౌకర్యం లేక కనీసం పల్లె వెలుగు బస్సులు కూడా చూడని గ్రామాల ప్రజలకు సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ బిటి రోడ్డు నిర్మాణం కు శంకుస్థాపన చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పాలకులు గాని ఈ ప్రాంత శ్రేయోభిలాషులు గాని రోడ్డు నిర్మాణం కోసం కృషి చేయకపోయినా కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవ తీసుకొని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సహకారంతో రోడ్డు నిర్మాణం పనులను త్వరలో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసు మల్లికార్జున గౌడ్ , బీసు బి సు భాష్ గౌడ్, మన్నే చంద్రయ్య ప్రభాతవార్తతో తెలిపారు. రెండు గ్రామాల ప్రజల చిరకాల వాంఛ కోరిక నెరవేరినట్లు అయిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్ట్ నాగేశ్వర రావుకు జాతీయ పురస్కారం

..అభినందనలు తెలిపిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 17 ప్రభాతవార్త*



జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ పుట్టా నాగేశ్వరరావుకు నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు (ఒడిశా) జాతీయస్థాయి పురస్కారంఅందుకున్నారు. జాతీయస్థాయిలో వివిధ విభాగాలకు చెందిన 35 మంది సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా భువనేశ్వర్ లో జ్ఞాపికలు అందించి సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ (ప్రెస్ ఫోటోగ్రాఫర్) నాగేశ్వరరావుకు జ్ఞాపిక అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒడిస్సా మానవహక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ శత్రుఘ్న పూజారి, ఒడిస్సా సమాచార పౌర సంబంధాల అధికారి హేమంత్ శర్మ, నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఫోటో జర్నలిస్ట్ నాగేశ్వరరావు జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు అభినందనలు తెలియజేశారు. నాగేశ్వరరావుకు జాతీయ పురస్కారం లభించడం పట్ల నల్గొండ జిల్లా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, అస్లం, జంగా లక్ష్మణ్ యాదవ్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావును అభినందించారు.

## కోటి రూపాయల నిధులు మంజూరు చేయాలి

*గుండాల, నవంబర్ 18 ప్రభాతవా*

ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన గ్రామాలలో ఒకటైన నూనెగూడెం అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతియేటా కనీసం కోటి రూపాయల నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు.గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు వంటి అర్హులందరికీ ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. .గ్రామ పాఠశాలలో సరైన తరగతి గదులు లేవని,అంగన్వాడీ, కమ్యూనిటీ భవనాలు




నిర్మించకపోవడం వల్ల గ్రామ పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.నూనెగూడెం వంటి వెనుకబడిన గ్రామాల అభివృద్ధి తమ అసలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే, స్థానిక ఎమ్మెల్యే, పార్లమెంట్ సభ్యులు ప్రతి ఏటా కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి తూనం సైదులు, పుల్లయ్య, మల్లయ్య, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య మృతికి నివాళులర్పించిన దైద రవీందర్

*రామన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త*

మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల సతీష్ తండ్రి అయిన సోమయ్య ఇటీవల మరణించడంతో సోమవారం ఆయన దశదినకర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ విచ్చేసి సోమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు ఉన్నారు



# పట్టణంలో ॥వందల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

నియోజకవర్గంలో 485 కోట్ల మంజూరు

.అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

*భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త :*

పట్టణ కేంద్రంలోని జగదేవ్పూర్ చౌరస్తాలో సోమవారం రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని, భీమలింగం వద్ద మూసిపై బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 56 కోట్లు మంజూరు చేసి టెండర్ ప్రక్రియాలో పూర్తి చేసి పది రోజులలో ప్రారంభోత్సవం చేస్తామని అన్నారు. వైఎస్ఆర్ హాయంలో కట్టిన ప్రాజెక్టల ద్వారాలనే ప్రస్తుతం తెలంగాణంలో సాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు. అభివృద్దే లక్ష్యంగా సాగు నీరు ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించి బునియదిగాని, పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి పల్లి కాల్వల విస్తరణ పనుల కోసం ప్రభుత్వం 485 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఐదు నియోజకవర్గాలకు సాగునీరు అందించి రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలిపారు.ఎన్నో ఏళ్ళు గా మూసి మురికి నీళ్లతో వ్యవసాయ చేసుకొనే రైతులకు సాగు నీళ్లు అందుంచే కాల్వల విస్తరణ పూర్తి చేసి 350 క్యూసెక్కుల నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ డబ్బులను రైతుల అకౌంట్లు జమ చేస్తామని తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అధికారులు శైలేంధర్, కృష్ణారెడ్డి, లావణ్య, భారత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బక్కయ్యగూడెం రేషన్ షాపులో నాసిరకం బియ్యం

**ఆందోళనలో లబ్ధిదారులు**

**నాసిరకం బియ్యం సరఫరాపై**

**డీలర్ల అసంతృప్తి**

నేరేడుచర్ల నవంబర్ 17 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకుసన్నబియ్యం సరఫరాలో పురుగులతో నిండితుట్టేలు కట్టిన నాసిరకం బియ్యం పంపిణీ చేస్తుండడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, బక్కయ్య గూడెం గ్రామంలోని చౌక ధరల దుకాణంలో నవంబర్ నెల సన్నబియ్యం పంపిణిలో భాగంగా బియ్యం తీసుకోవడానికి వచ్చిన ఒక లబ్ధిదారు, సంచిని తెరిచి చూడగా అందులో పురుగులు, బియ్యపు ఉండలు, బూజు చిహ్నాలు కనిపించాయి. వెంటనే ఆయన డీలర్‌కు సమస్యను తెలియజేయగా, మొదట్లో మార్పిడి చేయడానికి నిరాకరించాడని లబ్ధిదారు తెలిపారు. తరువాత లబ్ధిదారు నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేయడంతో, మరో సంచిని తెరిచి పరిశీలించి బియ్యాన్ని మార్చి సరఫరా చేశారు. రేషన్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా అధికారులు అత్యవసరంగా నాణ్యత తనిఖీలు చేపట్టి, నాసిరకం బియ్యం సరఫరాను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం సరఫరా చేసినప్పుడు సంవత్సరాల తరబడి బియ్యం నిల్వ ఉండెవి, ప్రస్తుతం ప్రభుత్వం ఇటీవలనే సన్న బియ్యం పంపిణీ చేపట్టగా అతి తక్కువ కాలంలో ఈ విధంగా నాసిరకం బియ్యం సరఫరా కావడం ఏమిటని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు, తమకు గోదాముల నుండి నాసిరకం బియ్యం సరఫరా అవుతుండడం యదార్థమేనని పలువురు డీలర్లు తెలిపారు, చౌక ధరల దుకాణాలకు వచ్చే బియ్యం బస్తాలలో కొన్ని బస్తాలు ఈ విధంగా వస్తున్నాయని పలుమార్లు గుత్తేదారుకు, అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేదని పలువులు డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని డీలర్లు లబ్ధిదారులు కోరుతున్నారు

## హుజూర్ నగర్ వార్త

## పదవ తరగతి విద్యార్థులకు చేయూత!!

**పరీక్ష ఫీజులు చెల్లించిన ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య**

**హ్యర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు**

హుజూర్ నగర్ రూరల్, నవంబర్17,ప్రభాతవార్త..



హుజూర్ నగర్ మండలంలోని కరక్కాయలగూడెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజును ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య చెల్లించారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనందించిన అంజయ్య దాతృత్వం గొప్పదన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం బొల్లం వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాసరావు, ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి అత్తివెంకటేశ్వర్లు, ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహారావు, ఆర్థిక కార్యదర్శి జయరామ్ పాల్గొన్నారు.

## ఇందిరా చౌక్ రహదారి డివైడర్ సరి చేయాలి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని ప్రధాన రహదారి ఇందిరా చౌక్ వద్ద మిర్యాలగూడ రోడ్డు వైపు ఉన్న డివైడర్ ప్రమాదకరంగా ఉందని దాన్ని సరిచేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడా లని మాజీ కమ్యూనిస్టు నాయ కుడు సామాజిక కార్యకర్త పాల కూరి బాబు కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భం గా సూర్యా పేట లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కి డివైడర్ సమస్యపై వినతి పత్రం ఇచ్చి ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణం లో ఇందిరా చౌక్ (అడ్డ రోడ్డు ) వద్ద ఉన్న మిర్యాలగూడ రోడ్డు వైపు ఉన్న డివైడర్ ప్రమాదకరంగా ఉండ డంవల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహన దారులకు ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్స్ కు మూల మలుపు వద్ద మళ్లించేందుకు వీలుగా లేకుండా రహదారి మారిందని రోడ్డు విస్తరణ సమ యంలో అధికారులు సరైన విధంగా ఇక్కడ డివైడర్ ఏర్పా టు చేయలేదని ఈ విషయంలో ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి డివైడర్ ను కొంత భాగం తొలగించి రోడ్డు విస్తరణ చేసి ప్రమాదాల నివారించాలని కోరా రు. ఈ విషయంలో స్పందించిన జిల్లా కలెక్టర్ హుజూర్ నగర్ ఆర్డిఓ వి శ్రీనివాసులకు ఫోన్ ద్వారా సంప్రదించి ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో మాట్లా డి సమస్యను పరిష్కరించే విధం గా కృషి చేయాలని కోరినట్లు పాలకూరి బాబు తెలిపారు.

## గరిడేపల్లి తహసిల్దార్ బదిలీ

గరిడేపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :

గరిడేపల్లి లో పనిచేస్తున్న తహసిల్దార్ బండ కవిత సోమవారం బదిలీ అయ్యారు. గరిడేపల్లి లో గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న తహసిల్దార్ బండ కవిత డిప్యూటేషన్ పై హుజూర్నగర్ కు బదిలీ అయ్యారు. ఇన్చార్జి తహసీల్దారుగా గరిడేపల్లిలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న స్రవంతికి అదనపు బాధ్యతలు అప్పచెప్పారు. ఈ మేరకు ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గరిడేపల్లి తహసిల్దారుగా ప్రస్తుతం స్రవంతి అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

## ధూళిపాల శ్రీనివాస్ కు సన్మానం

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త :



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పట్నానికి చెందిన ధూళిపాల శ్రీనివాస రావును సోమవారం ఆయన నివాస గృహంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, కళాకారుడు, మైనార్టీ నాయకుడు ఎస్కే అబ్దుల్ ఖాదర్ లు కలిసి పూలమాల శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుతారి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలన్నీ ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం ఈ చేయాలని ఈ సందర్భంగా కోరారు. బీసీ ఉద్యమానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి దేవి సమేత శ్రీ శంభు లింగేశ్వర స్వామి కల్యాణం

హుజూర్ నగర్ రూరల్,నవంబర్17,ప్రభాతవార్త



మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామంలోని నల్లకట్ట సంతాన కామేశ్వరి దేవి సమేత శ్రీ శంభు లింగేశ్వర స్వామి కల్యాణం దేవాలయంలోకార్తీక మాసం బహుళ త్రయోదశి సోమవారం సందర్భంగా దేవాలయం లో ప్రాతః కాలం మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం ,అష్టోత్తర శతనామ బిల్వార్చన, సహస్ర నామ అర్చన, స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగాజరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ,సాయంత్రం నందీశ్వర స్వామి వారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయం చైర్మన్ చిమట సైదులు ,సుధగాని రాములు, గూడెపు శ్రీనివాస్ , సుధాకర్, మట్టపల్లి, అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు,పిల్లల మర్రి వెంకట రమణ, ఉమ, కంపసాటి అంజయ్య,కాచవరపు చందర్ రావ్,వసంత,యరగాని సతీష్, విజయలక్ష్మి ్మ, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రామాలయంలో గోదా రంగనాయక స్వామి పవళింపు సేవ

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త :

హుజూర్నగర్ పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామ చంద్ర స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాయక స్వామి వారి పవ ళింపు సేవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిం చారు. దేవాలయంలో అద్దాల మండపం నందు పూలతో సుందరంగా అలంకరణ గావించి స్వామివారికి పవలింపు సేవ కార్యక్రమం అర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. అనంతరం ఆలయ స్థానచార్యుల కుటుంబ సభ్యులు, భజన మండలి బృందం ఆలపించిన మంగళ హారతులు, భక్తి గీతాలు భక్తుల ను రంజింప చేశాయి. అనంతరం నీరాజనం మంత్రపుష్పం, భక్తుల కు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాణ అధి కారి గుజ్జుల కొండారెడ్డి, స్థానా చార్యులు ముడుంబై శ్రీనివాస చార్యులు, ఆలయ అర్చకులు రంగబట్టరాచార్యులు, రెంటాల శ్రీనివాస శర్మ, భాస్కరాచార్యులు మురళీకృష్ణ మాచార్యులు, పట్ట ణ ప్రముఖులు కోట సూర్య ప్రకాష్ రావు గుండా రమేష్, సురేష్ రెడ్డి, పశ్య పిచ్చమ్మ, పొనుగుపాటి అశోక్ మహిళా భక్తులు పాల్గొన్నారు.



## నేరేడుచర్ల శివాలయంలో అభిషేకాలకు హాజరైన భక్తులు

**శివాలయాలలో కార్తీక రుద్రాభిషేకాలు**

**చివరి సోమవారం పోటెత్తిన భక్తులు**

నేరేడుచర్ల నవంబర్ 17 ప్రభాతవార్త



కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణము మండలంలో నిశివాలయాలలో భక్తులు పోటెత్తారు, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం, సోమప్ప దేవాలయాలలో ఆలయ పూజారులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, ఇరువంటి శ్రీనివాస శాస్త్రీయ ఆధ్వర్యంలో ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, పన్నీరు, విభూది, కొబ్బరి నీళ్లు, వివిధ రకాల పండ్ల రసాలతో వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు చేశారు, భక్తులు ఓం నమశ్శివాయ నినాదాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగి పోయారు, మహిళలు ఆయా ఆలయాల వద్ద కార్తిక దీపాలు వెలిగించారు, కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఆలయాలు పూజా సామాగ్రి విక్రయ దుకాణాలు సందడిగా కనిపించాయి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆలయ కమిటీ చైర్మన్ లు రాచకొండ రామకోటేశ్వరరావు, చిత్తనూరి సత్యనారాయణ లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు



# పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

వివిధ విభాగాలను తనిఖీ చేసిన ఈ ఓ వెంకట్రావ్.





**యాదగిరిగుట్ట, నవంబర్ 17,ప్రభాతవార్త:** యాదగిరగుట్ట లక్ష్మీ నర్సింహ స్వామి దేవస్థాన గోశాలలో ఈ ఓ వెంకట్రావ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గోమాతల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పశువైద్యుడు క్రమం తప్పకుండా గోమాతల ఆరోగ్య పరిశీలన నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. రికార్డులను పరిశీలించడం తో పాటు గోశాల నిర్వహణను సమీక్షించారు. వ్రత మండపం తనిఖీ.ఈ ఓ వ్రత మండపాన్ని సందర్శించి అక్కడ పూజలు చేస్తున్న భక్తులతో మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.అదేవిధంగా, వ్రత మండపం వద్ద ఉన్న దుకాణాన్ని కూడా తనిఖీ చేసి, వస్తువులను నిర్ణీత ధరలకు విక్రయించాలని, తప్పనిసరిగా ధరల పట్టిక ఏర్పాటు చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కఠినమైన సూచనలు జారీ చేశారు.శివాలయంలో ప్రసాద వితరణ.శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకొని, ఇటీవల ప్రారంభించిన ప్రసాద వితరణను ఈ ఓ పరిశీలించి, భక్తులతో మాట్లాడారు. శివాలయంలో ప్రసాదం అందిస్తున్న విధానంపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరిశుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు ప్రసాదం నాణ్యత, పరిమాణాన్ని మరింత మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు.




# అంగన్వాడికి బహుమానం

**రాజాపేట, నవంబర్ 17, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2 కు కొత్త ఉపేందర్, భానుప్రియ దంపతుల కొడుకు కొత్త ఉజ్వల్, కూతురు కొత్త ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా 3000 రూపాయలతో రెండు ఐరన్ ర్యాక్ లను సోమవారం బహుమతిగా అందజేశారు. అనంతరం దాతలను అంగన్వాడీ టీచర్ మదపతి పార్వతి, ఆయా కోయ విజయ శాలువాతో చిరు సన్మానం చేసి అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రుల తరపున ఐసిడిఎస్ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**యాదగిరిగుట్ట, నవంబర్ 17,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ సమావేశం నమిల సంజీవ అధ్యక్షతన సోమవారం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ మాట్లాడుతూ డిసెంబర్ 26వ తారీఖున ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్నటు వంటి భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్నదని నాటి నుండి నేటి వరకు అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు.దేశ స్వాతంత్రం కొరకు అదేవిధంగా తెలంగాణలో జరిగినటువంటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిర్వహించినటువంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డదని ఆ పోరాటాలలో 4500 మంది కమ్యూనిస్టుల త్యాగాలతో 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఇంత చరిత్ర కలిగిన పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో శాఖా కార్యదర్శి కాటం శ్రీకాంత్ మండల కార్యవర్గ సభ్యులు సుబ్బురు నరసయ్య, నమిల సంజీవ ర్యాకల సాగర్,రాకల మహేందర్,సుబ్బూరు కరుణాకర్,కళ్లేపల్లి మల్లేష్, రమేష్,కాటం మల్లుస్వామి, ఆర్ మల్లుస్వామి,కరుణాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**రాజాపేట, నవంబర్ 17, ప్రభాతవార్త :**



రాజాపేట మండలం చల్లూరు గ్రామం లో సోమవారం బొంత సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు ,కనతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు పరీక్షలు జరిపి అవసరమైన సలహాలు సూచనలు వైద్య నిపుణులు అందజేశారు. మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బడే ఎల్లయ్య, మునిగడప కనకయ్య, మీస బాల మల్లయ్య, శ్యామల రమేష్, గుంటి కరుణాకర్, గడమల్ల యాదేందర్, లంకోజి వెంకటేశం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 140మందికి షుగర్, బీపీ, టెస్టులు చేసి, ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 40మందిని రెఫర్ చేశారు. .వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేస్తారన్నారు. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో డాక్టర్లు ,,సాయిదీప్, రియా, పల్లవి, మార్కెటింగ్ ఇన్చార్జి,సుధాకర్ శేఖర్,రాకేశ్ లు సేవలందించారు. వారికి బొంత సుధాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పి సత్కరించారు.

# సీసీ రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలి

**తుర్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:**



సీసీ రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని బీసీ కాలనీని పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో బీసీ కాలనీ ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు సిసి రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ లేక అక్కడి కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి సిసి రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, శాఖా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశం, కాలనీవాసులు కసర బోయిన కనకరాజు, కసిర బోయిన ఐలమ్మ, మల్లమ్మ ,సహస్ర, సాయి ,రాసాల లాస్య లత, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**.యాదగిరిగుట్ట, నవంబర్ 17,ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని 5వ వార్డు లో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.5వ వార్డుకు చెందిన కళావతి రమేష్ లబ్ధిదారుల యొక్క సొంత ఇంటి కల నెరవేర్చి గృహప్రవేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత చేతుల మీదుగా పట్టుబట్టలు పెట్టారు,అదేవిధంగా పొట్టేలు ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అరుణాచలంలో మొక్కును చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

**తుర్కపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కావాలని, రెండున్నర సంవత్సరాల క్రితం టీపీసీసీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టే విధంగా ఆశీర్వదించాలని కోరుతూ తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు బొ రెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో అరుణాచలంలో మొక్కుకున్నట్లు తుర్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టి మొక్కును సోమవారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కును చెల్లించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమల వెంకటేశం ,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శ్రీనివాస్, భూక్యా రమేష్ నాయక్ ,పాల్గొన్నారు



# మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే తొలగిస్తాం

**మున్సిపల్ కమిషనర్.**

***తిరుమలగిరి నవంబర్ 17 ప్రభాతవార్త***



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో భవనాలు మున్సిపల్ చట్టాని అధికమించి నిర్మిస్తే భవనాలను తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ మున్నీరుహాలీ తెలిపారు. సోమవారం నాడు ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ భవనాలను కమర్షియల్ భవనాలు నిర్మిస్తూ హౌస్ పర్మిషన్లు తీసుకున్న వారు కమర్షియల్ భవనాలుగా నిర్మిస్తున్న వాటిని గుర్తించి ఆరుగురికి నోటీసులు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం పర్మిషన్లు తీసుకుని నిర్మాణం చేపట్టినట్లయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అలా కాకుండా ఇంటి నిర్మాణం పర్మిషన్ తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేసిన భవనాలను గుర్తించి మున్సిపల్ చట్టాన్ని అధిగమించిన విధంగా ఉన్నట్లయితే వాటిని తొలగిస్తామని ఆయన చెప్పారు పర్మిషన్లు ఏ విధంగా తీసుకున్నారో అలాంటి నిర్మాణాలు చేపడితే ఎవరికి ఇబ్బందులు ఉండవని ఆయన తెలిపారు అదే కాకుండా హౌస్ ఓనర్లు ముందుగా వారి అవసరం మేరకు సెల్ఫ్ డిక్లరేషన్ తో నిర్మాణము చేపడతామని వారు పర్మిషన్లు తీసుకుని ఇంటి నిర్మాణం జరుగుతున్న క్రమంలో స్టేట్ బ్యాంకు కాకుండా నిర్మాణాలు చేసినట్లయితే వాటిని కూడా తొలగిస్తామని వారు తెలిపారు అదే కాకుండా మున్సిపల్ చట్ట చట్టం ప్రకారం నిర్మాణాలు జరిగిన వాటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని వాటికి లోబడి ఎవరు నిర్మాణాలు చేసిన మున్సిపల్ చట్టం ప్రకారం తొలగించడం జరుగుతుందని ఆయన అన్నారు తిరుమలగిరి మున్సిపాలిటీలో ఇప్పటివరకు జి ప్లస్ టు పర్మిషన్ మాత్రమే ఉన్నాయని అవి కాకుండా ఎవరైనా అదనంగా నిర్మాణం చేపట్టినట్లయితే ఇంటి నెంబర్ వచ్చిన తర్వాత వాటికి పెనాల్టీ రూపంలో పెనాల్టీ మున్సిపల్ చట్టంలో ఉండబడిన విధంగా వారికి ఎలాంటి విధించబడుతుందని ఆయన అన్నారు అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని అలా చేసిన వాటికి మున్సిపల్ అధికారులు అభ్యంతరం తెలిపి నిర్మాణాలని ఆపుతారని ఆయన చెప్పారు తిరుమలగిరిలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ లేకపోవడం వల్ల ఇంటి నిర్వాహకులు వారి ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నారని నిర్వాణ లోపంతో ఇలాంటి పనులు జరుగుతున్నాయని వీటిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు.

## సూర్యాపేట వార్త



## బందు చేసిన పత్తి మిల్లులు

***తిరుమలగిరి నవంబర్ 17 ప్రభాతవార్త.***




సీసీఐ పత్తి జిన్నికి మిల్లులో పత్తి కొనుగోలు విషయంలో విధించిన నిబంధనలు సడలించేవరకు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా సిసిఐ పత్తి కొనుగోలు మరియు ప్రైవేటు పత్తి కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేశారు సోమవారం నుండి సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి కొనుగోలు నిషేధం ఉండడంతో రైతులు ఎవరు తీసుకురాలేదు కొనుగోలు లో ఆదేశాలు వచ్చేవరకు అమ్మకం మరియు కొనుగోలు జరగదని రైతులు ముందస్తుగానే సమాచారం ఉండడంతో రైతులు రాలేదు వచ్చిన రెండు మూడు ట్రాక్టర్లు సైడుకు పెట్టుకుని నిరీక్షణ చేస్తున్నారు మిల్లుల వద్ద ఎలాంటి పత్తి సీసీఐ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో పత్తి మిల్లు యాజమానులు మిల్లుకు గేటు వేసేసి తాళం వేశారు.

## ప్రజావాణిలో 42 దరఖాస్తుల స్వీకరణ

***ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)***



ప్రజావాణి పిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని వారం రోజుల్లో ప్రజావాణి పిర్యాదుల స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.కోర్ట్ కేసులు ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే తదుపరి వాయిదా నాటికి కౌంటర్ ఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం అవసరం ఉంటే తెలియజేయాలనీ అలాగే ప్రభుత్వ కార్యాలయాల కి చెందిన భూముల వివరాలు రికార్డ్ లలో అప్డేట్ చేయాలని అన్నారు.జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించాలని అలాగే పురోగతి పై నివేదికలు వెబ్ లింక్ ద్వారా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు , ఆర్డీఓ వేణు మాదవ్,మహిళా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు, హౌజింగ్ పిడి సిధార్థ, ఇరిగేషన్ అధికారి,జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ శిరీష, డి ఎస్ సి డి ఓ కే. దయానంద రాణి,డి పి ఓ యాదగిరి,డి ఈ ఓ ఆశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు

***నూతనకల్.. నవంబర్ 17 ప్రభాతవార్త..***



కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా మహిళలు,శివ, ఆంజనేయ,అయ్యప్ప మాలధారణ స్వాములు,భక్త ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించి కుంకుమార్చన, పుష్పార్చన,అభిషేకాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

***ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)***



శీతాకాలం లో జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిందని ఉదయం వేళల్లో మంచు కురుస్తున్నందున వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. చలిలో ప్రయాణం కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉన్నందున వాహనదారులు రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. తెల్లవారుజామున చలి ప్రభావం, పొగమంచు ఎక్కువగా ఉంటుంది కావున అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు లైటింగ్ కండిషన్ చూసుకోవాలి, తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు, కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి, పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మధ్యలో దూరం పాటించాలి, రోడ్డు రిఫ్లెక్టర్లను గమనిస్తూ వాహనాలను నడపాలన్నారు. విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలన్నారు. భీమ్ లైట్లు మాత్రమే వాడాలన్నారు. ఒక వాహనానికి మరొక వాహనానికి మధ్య దూరం పాటించాలన్నారు. గ్లవ్స్ తప్పనిసరిగా ధరించాలన్నారు. శీతాకాలంలో వాహనాలపై ప్రయాణించేటప్పుడు అత్యంత జాగ్రత్తలు పాటించాలని ఎస్పి నరసింహ అన్నారు.

## ప్రాణ రక్షణ కల్పించండి

***నూతనకల్.. నవంబర్ 17 ప్రభాతవార్త:***

.నాకు ప్రాణ రక్షణ కల్పించండి అని మండల పరిధిలోని వెంకే పల్లి గ్రామానికి చెందిన పాల్వాయి నాగరాజు మండల పోలీస్ అధికారి నాగరాజును సోమవారం వేడుకున్నారు నాకు గత కొన్ని రోజుల నుండి నాగారం మండలానికి చెందిన చిప్పలపల్లి పండు ఫోన్. వాట్సప్ ద్వారా నన్ను చంపుతానని బెదిరించడంతోపాటు ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మెసేజ్లు పెడుతున్నారని తెలిపారు కావున అతనిపై చట్టారీత్యా చర్యలు తీసుకోనీ నాకు ప్రాణ రక్షణ కల్పించి తగిన న్యాయం చేయాలని కోరినట్లు వారు తెలిపారు

## సిపిఐ జాతను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

***తిరుమలగిరి నవంబర్ 17 ప్రభాతవార్త***




ఖమ్మంలో డిసెంబర్ 26న భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల ముగింపు ఉత్సవాలను జయప్రదం కోసం నవంబర్ 15న బాసరలో ప్రారంభమై, తుంగతుర్తి లో 23వ తేదీన ప్రారంభమై నాగారం, తుంగతుర్తి,మద్దిరాల,నూతనకల్ మండలాలలో జరుగు జాతరను జయప్రదం చేయాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. సోమవారం మల్లీశ్వరి థియేటర్లో నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడాతూ..భారత గడ్డపై వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. 100 వసంతాలు పూర్తి చేసుకుని దేశ స్వాతంత్రంలో ప్రాణ త్యాగాలు చేసి, అనేక ప్రజా సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి వారి హక్కుల కోసం ముందుండి పోరాడి సాధించుకున్న చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ.నిరంకుశ నిజాం సర్కారును తరిమి కొట్టి,తెలంగాణ కోసం నాలుగు వేల మంది అమరులై,10 లక్షల ఎకరాల భూమిని పంచి, 3000 గ్రామ స్వరాజ్యాలు సాధించిన పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు.ఈ సమావేశంలో తిరుమలగిరి,నూతనకల్, తుంగతుర్తి,మండల కార్యదర్శి ఎస్డి ఫయాజ్, తొట్ల ప్రభాకర్, పాల్వాయి పున్నయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రాజారామ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, కే రామస్వామి,తిపిరాల శ్రీకాంత్,ఎం డి ఏక్ బాల్ ,యానాల వెంకట్, పురుషోత్తం,నాగుల గాని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలి

**కళాశాల ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి**

భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త:యాదాద్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 27లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేశ్ రెడ్డి సోమవారం తెలిపారు. రెండేళ్ల వ్యవధి ఉండే డిప్లొమా ఇన్ మెడికల్ అనేస్తేసియా టెక్నాలజీ (డీఎఎన్ఎస్),డిప్లొమా ఇన్ ఈసిజి టెక్నీషియన్ (డీఈసిజి) కోర్సుల్లో ప్రవేశం కొరకు ఇంటర్ బైపీసీ, ఎంపీసీ లలో ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకవాలని తెలిపారు.తదుపరి ఇతర ఇంటర్మీడియేట్ కోర్సుల విద్యార్థులుకు కూడా అవకాశం కల్పిస్తామని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు.

## రాష్ట్ర స్థాయి ఖో ఖో గేమ్స్ కు ఎంపిక

***నూతనకల్.. నవంబర్ 17 ప్రభాతవార్త..***



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎల్క పూజ అండర్ 14 రాష్ట్రస్థాయి కోకో గేమ్స్ కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రాముల నాయక్ సోమవారం తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలికల విభాగంలో జిల్లా జట్టు తరఫున ఎం పికైనట్లు తెలిపారు పూజ ను ఫిజికల్ డైరెక్టర్ చెరుకు నాగే ందర్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు..

# వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మాధవి లత

*భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు సూచనల మేరకు సోమవారం సంస్థ కార్యదర్శి వి మాధవిలత ఆధ్వర్యంలో రాయగిరి లోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలోవయోవృద్ధుల నిర్వహణ,సంక్షేమ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోవృద్ధులు ఒంటరివారు కారని, చట్టంలో వారి సంక్షేమానికి అన్ని హక్కులు చేర్చబడ్డాయని,ప్రభుత్వమే కాకుండా సంక్షేమ సంఘాలు, పౌరులు బాధ్యత తీసుకొని వారి హక్కులను కాపాడాలని తెలిపారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే 15100 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అప్పీల్ చేసుకోవటానికి జిల్లా కలెక్టర్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని ప్రభుత్వ కార్యాలయాలు,ఆసుపత్రి, బ్యాంకులు,



దేవాలయాలలో వయో వృద్ధులకు ప్రత్యేక వసతులు కల్పించి సేవలు అందించనున్నట్లు తెలిపారు. వయోవృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు, భువనగిరి రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి,జిల్లా మానసిక, ఆరోగ్య వైద్య అధికారి డా. ప్రీతి స్వరూప్ జిల్లా వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశం, సభ్యులు బాలేశ్వర్, అంజయ్య, చంద్రశేఖర్ తదితర సంఘ సేవా సభ్యులు ఆశ్రమంలో ఉన్న వయోవృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

# దుర్గా భవాని ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మర్చంట్ ను సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

*సూర్యాపేట టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త*

:దుర్గా భవాని ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మర్చంట్ ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్ లో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా నిర్వహకులు కందుకూరి క్రాంతి కుమార్ ఉపేంద్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన దుర్గా భవాని ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మర్చంట్ ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడే ఫ్రూట్స్, వివాహాది, శుభకార్యాలకు ఉపయోగపడే ఫ్లవర్స్ ని నాణ్యమైనవి విక్రయించి వినియోగదారుల



మన్ననలను పొందాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ తాజా ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్స్ సరసమైన ధరలకే తమ వద్ద లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తన్వీర్ పాషా,నాగుల వాసు, సుశాంత్, చెర్రీ, పత్తేపురం త్రిశూల్, కందుకూరి సోమేశ్, బోడ విష్ణు, యాదాసు పాండయ్య తదితరులు పాల్గొన్నారు

# రామానుజన్ గణిత ఒలంపియాడ్ లో సత్తా చాటిన జయ పాఠశాల

*సూర్యాపేట టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త:*




రామానుజన్ గణిత అకాడమి రామచంద్రాపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్ లో జయ స్కూల్ సూర్యాపేట నుండి 69 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. 5వ తరగతి నుండి 12 మంది విద్యార్థులు, 6వ తరగతి నుండి 8 మంది విద్యార్థులు, 7వ తరగతి నుండి 10 మంది విద్యార్థులు, 8వ తరగతి నుండి 12 మంది విద్యార్థులు, 9వ తరగతి నుండి 12 మంది విద్యార్థులు, 10వ తరగతి నుండి 15 మంది విద్యార్థులు అర్హత సాధించారని అన్నారు. పాఠశాలలో గణితం పై నిర్వహించే వివిధ కార్యక్రమాలు, వర్క్ షాపులు అత్యుత్తమ ప్రోగ్రామ్ ద్వారా టాలెంట్ టెస్టులలో విజయం సాధిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ ,డైరెక్టర్లు జెల్లా పద్మ బింగి జ్యోతి లు అభినందించారు.తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ




*చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త.*

చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులకు సోమవారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికిలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి బ్రమణి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ బాబు, సుజాత, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటి స్కూల్లో కోటి దీపోత్సవం

*చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త.*



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని త్రినిటీ హైస్కూల్ లో కార్తీక మాసం చివరి సోమవారం రోజున కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొని కోటి దీపోత్సవం పూజా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత దీపం వెలిగించారు. ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ కార్తీక మాసంలో సోమవారం రోజున జ్యోతి వెలిగించడం వలన మనసులో చెడు వదిలి మంచి ఉత్తేజం ఏర్పడుతుందని, జ్యోతులు వెలిగించడం వలన విద్యార్థుల మనోవికాసం ఉత్తేజమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కృష్ణారావు ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

*నడిగూడెం, నవంబర్ 17, ప్రభాతవార్త:*



మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి వెంకట్ రెడ్డి మృతి చెందడంతో సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంతాపం తెలిపారు. ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకట్ రెడ్డి మృతి బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులు పల్లా.నర్సిరెడ్డి, సీనియర్ నాయకుల అనంతుల ఆంజనేయులు,మాజీ జడ్పీటీసీ మార్తి ఉపేందర్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి , గార్లపాటి సురేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు వినతి

*భువనగిరి రూరల్ నవంబర్ 17 ప్రభాతవార్త*

:భువనగిరి మండల పరిధిలోని కేసారం,బాలంపల్లి గ్రామాల నుండి రాయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసారం నుండి రాయగిరికు మూడు కిలోమీటర్లు నడుస్తూ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యక్తం చేశారు.గతములో ఆర్టీసీ బస్సులు ఉదయం సాయంత్రం వేళల్లో నడిచేవని,ప్రస్తుతం బస్సులు రావడం లేదని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని బస్సులను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కాశపాక కవిత, ఎస్. మున్నీ , ఎస్ శారద, పి.యామిని, సి హెచ్ లలిత,సి హెచ్ అనిత, యాదయ్య , రవి, నర్సింహ, బాలస్వామి,మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

*బీబీనగర్, నవంబర్ 17 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం లోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ఉన్నారు.

# ఏ బి ఏ పి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

*సూర్యాపేట టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త:*

శబరిమల లో మండల దీక్ష పూజలు ప్రారంభించిన సందర్భంగా, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ, ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ పిలుపు మేరకు అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద ఏ బి ఏ పి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు స్వామి మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయస్థాయిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నవంబర్ 16వ తేదీ నుండి జనవరి 18 వరకు ధర్మ ప్రచార సభ ద్వారా శబరిమలకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వఇస్తున్నామన్నారు. ఏ బి ఏ పి సొంత భవనం నిర్మించుకొని అందులో నే అన్నదానం శబరిమల నూతన మెల్ శాంతులతో ప్రారంబొత్సవం చేసుకోవడం జరిగిందని సూర్యాపేట లోని అయ్యప్ప స్వామిభక్తులు అన్నదానా కార్యక్రమం నకు, భవన నిర్మాణం నకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పి ఆర్ ఓ సుంకాని శ్రీనివాస్, సభ్యులు, సిద్దప్ప, మాలి లింగారెడ్డి, తుడి మధు, దూలం నగేష్, గుండేటి లక్ష్మణ్, కైరంకొండ రమేష్, జీవన్, మధుకర్ రెడ్డి, చల్ల నరేందర్, విక్రమ్, రాచకొండ కృష్ణ, ఏ రాంబాబు, సందీప్ ఎం బి వీడియో రావు, వజ్రాల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం చేసే ప్రతి రైతు సాగు చట్టాలపై అవగాహన అవసరం

*తుంగతుర్తి, నవంబర్ 17. ప్రభాతవార్త..*



ప్రతి రైతు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భూ చట్టాల నిపుణుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. లిఫ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ సాగు న్యాయ యాత్ర లో భాగంగా సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని భూమి సునీల్ మాట్లాడుతూ...దళారీ వ్యవస్థ పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన సాగు న్యాయం సాధ్యమవుతుందని అన్నారు 1990 సంవత్సరం తర్వాత వ్యవసాయం వ్యాపారంగా మారిందని అన్నారు రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, నాణ్యతలేని విత్తనాలు, ఎరువుల మోసాలు,, పంటల బీమా వంటి కీలక అంశాలపై రైతులుపూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. ప్రపంచంలో పలు దేశాల్లో భూ చట్టాలను సమర్థంగా వినియోగిస్తూ రైతులు లబ్ధి పొందుతున్నారని, అలాంటి అవగాహన మన రాష్ట్రంలో కూడా రైతులు భూ చట్టాలను వినియోగించుకొని రైతులు లబ్ధిపొం దేల ఉండాలని సూచించారు. ప్రస్తుతం మన భారతదేశంలో 175కుపైగా భూ చట్టాలు ఉన్నాయనీ, అవన్నీ రైతులకు ఉపయోగపడేలా అవగాహన కల్పించడమే ఈ యాత్ర లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకు ప్రతి ఒక్కరు తలా పదిమందికి ఈ విషయాలను తెలియజేయా లని పిలుపునిచ్చారు. భూమి ఉండి పాసుపుస్తకం లేకపోయినా, ఇతర ఏ భూ సమస్య ఉన్న ప్రభుత్వ నిర్దేశించిన నమూనాలో మీసేవ కేంద్రాల ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. ఇది దేశంలోనే తొలిసారిగా సాగు చట్టాలపై రైతులలో లోతైన అవగాహన కల్పించేందుకు చేపట్టిన అధ్యయన యాత్రగా గుర్తించారు. అంతేకాకుండా, రైతులు వినూత్న పంటల వైపు దృష్టి సారించాలని, అధికంగా ఎరువుల వాడకం వల్ల ప్రజలు అనారోగ్యానికి లోనవుతున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం, లిఫ్స్ సంస్థ ప్రతినిధులు, అడ్వకేట్లు జీవన్, రవి, అభిలాష్, సందీప్, దాయం కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఏడిఏ రమేష్ బాబు, డిప్యూటీ తహసిల్దార్ యాదగిరి, ఆర్ ఐ లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ ఏఈఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీరే .. పిల్లల పాలిట తాగునీరా

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 17 (ప్రభాత వార్త)*



జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామంలోని చెలిమే బావి పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారి, పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రైమరీ పాఠశాల, జడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటకు, అలాగే పిల్లల త్రాగు నీటికి ఈ బావి నుంచే నీరు తీసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఈ బావి పూర్తిగా మురుగు వాసన, మలినాలు, పురుగులు నిండిపోయి ఉండటంతో నీరు వాడటానికి సైతం అనారోగ్యకరంగా మారింది. నీటి నుంచి దుర్వాసన రావడం, నీటిలో పురుగులు తేలుతూ ఉండటం చూసి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. "ఈ నీళ్లతో చేసిన భోజనం మాకు వద్దు" అంటూ చిన్నారులు సందేహం, భయంతో దూరం పెడుతున్నారు. మరోవైపు మిషన్ భగీరథ నీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్థులు కూడా ఇదే బావి నీటిని వాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువకులు ప్రభుత్వాన్ని వెంటనే స్పందించాల్సిందిగా కోరుతున్నారు. చెలిమే బావిని తక్షణమే శుభ్రపరచి, బ్లీచింగ్ వేయడంతో పాటు, రెండు పాఠశాలలకు తాత్కాలికంగా మినరల్ వాటర్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం ముప్పులో పడకముందే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయండి

*సూర్యాపేట టౌన్, నవంబర్ 17, ప్రభాతవార్త:*



మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరెక్కల సంజయ్ ఆధ్వర్యంలో మాలల రణభేరి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సుప్రీం కోర్ట్ సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేశారని అన్నారు. రోస్టర్ పాయింట్లు సవరణ చేయాలని, దీని వల్ల వచ్చే ఐదు శాతం ఉద్యోగ అవకాశాలు కూడా మాలలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. మాలల కోసం ప్రత్యేకమైన మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకే నవంబర్ 23న హైదరాబాదు సరూర్ నగర్ స్టేడియం లో మాలల రణభేరి మహాసభకు లక్షమంది మాలలు తరలివచ్చి మహాసభ ను జయప్రద చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లేదు వినయ్, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనుములపురి కృష్ణ, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరళ, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుమలత, నల్గొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మధుబాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, రవికాంత్, లలిత, విజయ్, మోనిక, పాల్గొన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను తెలుసుకుని పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎస్పి అన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం

..గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగాణం.

..స్వామివారి కళ్యాణానికి హాజరైన భువనగిరి ..శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి.



*వలిగొండ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :*

మండలంలోని సుంకిశాల గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో 28వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నులవిందుగా నిర్వహించారు. కళ్యాణ కార్యక్రమం యాదాద్రి ఆలయ విశ్రాంతి అర్చకుడు కారంపూడి లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో శ్రీపద్మావతి అలివేలుమంగ సీమేవెంకటేశ్వరస్వామి కళ్యాణమహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లను ఆలయ ప్రాంగాణంలోని పురవీధుల గుండ ముత్యాలపల్లకిపై ఊరేగింపు చేయగా, భక్తులు స్వామివారి పల్లకిని తాకుతూ భక్తిపారవశ్యంతో పరవశించారు. ఈ కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామివారికిపట్టువస్త్రాలను అచ్చిరెడ్డి ధనమ్మ దంపతులు సమర్పించారు. కళ్యాణం నిర్వహిస్తుండగా భక్తులు ఆ దృశ్యాన్ని తిలకిస్తూ ఆనందడోలికల్లో తేలియాడుతూ గోవిందనామస్మరణ చేయడంతో ఆలయ పరిసర ప్రాంగణమంతా హరినామస్మరణతో మారుమోగింది. కళ్యాణం అనంతరం ముత్యాల తలంబ్రాలు పోసి కార్యక్రమాన్ని ముగించగా, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం వారికి అలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికి, కళ్యాణం అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వామివారి కళ్యాణాన్ని చూడడానికి వందలాదిమంది భక్తులు తరలిరాగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకోగా, ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. అదే విధంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు పైళ్ల సంజీవరెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్

*గుండాల, నవంబర్ 18 ప్రభాతవార్త,*



రైతులందరూ తమ పశువులను సీజనల్ వ్యాధుల ను ండి రక్షి ంచుకోవడానికి గాలి క ుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయి ంచుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ సూచించారు. ఉచితంగా లభిస్తున్న ఈ టీకా అవకాశాన్ని రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, పశువుల ఆరోగ్యం కాపాడుకోవడం అత్యంత కీలకం అని ఆయన పేర్కొన్నారు. గుండాల మండలంలోని వస్తాకొండూరు గ్ర్రామలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టీకా శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ యాకుబ్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు సుమారు 128 పశువులకు టీకాలు అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు గోవింద్, కిష్టయ్య, నరేష్, సోమశేఖర్, అలాగే స్థానిక రైతులు పాల్గొన్నారు.

# అద్దె చెల్లించాలని తహసీల్దార్ కార్యాలయానికి తాళం

*అడ్డగూడూరు, నవంబర్ 17 ప్రభాత వార్త*

:అద్దె చెల్లించడం లేదని ఆగ్రహించిన ఇంటి యాజమాని తాహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసిన సంఘటన సోమవారం యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలంలో చోటుచేసుకుంది. పట్టణ కేంద్రానికి చెందిన బైరెడ్డి లక్ష్మారెడ్డి, బైరెడ్డి సోమిరెడ్డి సొంతభవనాన్ని తాహసీల్దార్ కార్యాలయమునకు అద్దెకు తీసుకున్నారు. సుమారుగా రెండేళ్ల అద్దె రూ. 2.50లక్షలు రావాలని భవన యాజమాని తెలిపారు. కార్యాలయముకు వచ్చిన సిబ్బంది బయటనే వేచి ఉన్నారు. అద్దె చెల్లించాల్సింది వాస్తవమేనని బిల్లు చేసి ఉన్నత అధికారులకు పంపించానని తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. త్వరలో అద్దె వస్తుందని తహసిల్దార్ చెప్పడంతో యాజమాని శాంతించారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్రా భివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రతి ధాన్యం గింజను కొని రైతులకు న్యాయం చేస్తాం.

మిర్యాలగూడ,నవంబర్ 17. ప్రభాతవార్త:



ఉమ్మడి నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో రూ 171.5ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు సహచర రోడ్లు!! భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా శెట్టి పాలెం నుండి అవంతిపురం వరకు 74 కోట్ల రూపాయల నిర్మించనున్న నాలుగు లైన్ల రోడ్డు పనులకు స్థానిక మున్సిపాలిటీ పరిధిలో 41 కోట్ల రూపాయల బి టి, సి సి రోడ్డు, 15 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ తడకమళ్ళ డబల్ రోడ్డులు ఆరు లైన్లుగా మార్చేందుకు, మూడు కోట్ల రూపాయల వ్యయంతో పైవంతెన, మున్సిపాలిటీ ఏరియా, మునిసిపల్ ఆఫీస్ ఏరియా సుందరీకరణ పనులకు శంకుస్థాపన, 31 కోట్ల రూపాయల టీ ఎఫ్ యు ఐ డి సి నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు మురికి కాలువల,రూ 5 కోట్ల తో నిర్మించిన కేవఎన్ఎమ్ డిగ్రీ కళాశాల అదనపు భవనం, రూ 2.25 కోట్లతో నిర్మించిన జూనియర్ కళాశాల అదనపు భవనాన్నివారు . ఆయన మాట ్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, వనరులు, ఎత్తిపోత పథకాలను సత్వరమే నూరు శాతం పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించి ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందించడం దేశ చరిత్రలోనే మంచి పథకమని, ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు పండించిన ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేసి 72 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో57 కోట్ల రూపాయల వ్యయంతో ప్రధాన కాలువ లైనింగ్ పనులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. 24 కోట్ల రూపాయల వ్యయం 20 కోట్ల రూపాయలతో చెక్ డ్యాములు, 20 కోట్ల రూపాయల ఫీడర్ ఛానళ్ళ నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఐదు ఎత్తిపోతల పథకాలను త్వరలో పూర్తి చేస్తామన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇచ్చేందుకు చిత్తశుద్ధితో ఉన్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్ల రూపాయల తో రహదారుల మంజూరి, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబల్ రోడ్డు నిర్మాణం, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గం 350 కోట్లు హ్యాం రోడ్లకు టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. తెలంగాణ చరిత్రలోనే 65 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లను చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ 10,500 కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాద్ విజయవాడ, రూ 7600 కోట్లతో హైదరాబాద్ చిట్యాల రహదారి పనులను చేపట్టినట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయల విలువగల హం రోడ్లమంజూరీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుం దూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్ !!బి చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రావు లు మాట్లాడారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవార్ మంత్రులకు పుష్పగుచ్ఛాలంది ం చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలే పాటి, ప్రజారోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీరు కందుకూరి వెంకటేశ్వర్లు, ఆర్!!బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, అదనపు ఎస్పి రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న, ఎంపీడీవో శేషగిరి శర్మ, డిప్యూటీ తహసిల్దార్ రజినీకాంత్,ఎంపీ ఓ మాతంగి రమేష్ అధికారులు, ప్రజాప్రతినిదులు గాయం ఉపేందర్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్,పొదిల శ్రీనివాస్, గుండు నరేందర్, మన్యం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



## కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రభాత వార్త)

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సాయంత్రం చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పూర్తి చేశారా అని అడిగి తెలుసుకొని ఎప్పటికపుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసినంత వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.



మిల్లర్ల వద్ద లారీలు ఆగుతున్నాయని, లారీల వచ్చిన వెంటనే ఆన్లోడ్ చేసి లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారు. అవసరమైతే అదనంగా లారీలు పంపాలని తెలిపారు. కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్ విండో కార్యదర్శి ఎరుకల రమేష్, తదితర అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

జాజిరెడ్డిగూడెం నవంబర్ 17 (ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డుగా పెరిగిన చెట్లను తొలగించే పనుల నిర్వహణలో భాగంగా ఈ రోజు మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డిస్కాం అధికారులు తెలిపారు. ఈ పనుల కారణంగా తిమ్మాపురం ఫీడర్ మరియు కొత్తగూడెం ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. తాత్కాలిక అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ సిపిఐ ధ్యేయం

సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య పరిరక్షణ సిపిఐ ధ్యేయమని పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఐ బస్సు జాత కరపత్రంను పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, కార్మిక, రైతు ఉద్యమాలలో పోరాటాలను ప్రజలకు వివరించేందుకు, సామాజిక న్యాయం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, సీపీఐ వందేళ్ల ప్రచార బస్సు జాత ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకత్వంలో గద్వాల నుండి ప్రారంభమై ఖమ్మంలో ముగుస్తుందని తెలిపారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బస్సు జాత నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్, మూసి, కలుషిత జలాలతో, పరిశ్రమలతో, పరిశ్రమల రసాయనాల కాలుష్య ప్రాంతంగా మారడంతో పుట్టిన శిశువు నుండి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక గ్రామాలలో ఫ్లోరైడ్ తో జీవచ్ఛవాలుగా బతికి ఉన్న శవాలుగా మారారని అన్నారు. సాగు, త్రాగు నీరుకై ప్రాజెక్టులు నిర్మించి ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం మూడు దశలుగా సీపీఐ పాదయాత్ర నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రి కి కనువిప్పు కలిగేలా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణానికి విచ్చేస్తున్న బస్సు జాత బహిరంగ సభను విజయవంతం చేయాలని శేఖర్ రెడ్డి కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభ లో 45 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, భవిష్యత్తులో వామపక్ష ఐక్యత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు,రండి నరసింహా, నీళ్ల బిక్షపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, మర్రిగూడెం, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్, గుర్రంపోడు, దామరచర్ల, అడవిదేవులపల్లి, నార్కెట్‌పల్లి

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364